సిఎంకు ఘనస్వాగతం

శాంతిపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త: కుప్పం పర్యటనకు విచ్చేసిన సిఎం చంద్ర బాబు నాయుడుకు శుక్రవారం సాయంత్రం ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం ఘన స్వాగతం పలికారు. శుక్రవారం సాయంత్రం 6.30గంటల ప్రాంతంలో సిఎం చంద్రబాబు దంపతులు బెంగళూరు నుంచి హెలికాప్టర్‌లో మండలంలోని తుమ్మిశి వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్,పికెఎం ఉడా ఛైర్మన్ బిఆర్ సురేష్ బాబు, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, స్థానిక నేతలు ఘనస్వాగతం పలికారు. అనంతరం సిఎం దంపతులు రోడ్డుమార్గంలో శివపురం వద్దగల స్వగృహం చేరుకున్నారు. రాత్రి సిఎం చంద్రబాబునాయుడు తమ స్వగృహంలో కుప్పం నియోజకవర్గ అభివృద్ధిపై కడ పిఎసి కమిటీతో చర్చించారు. అలాగే కుప్పంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, చేపట్టాల్సిన పనులపై సుదీర్ఘంగా సమీక్షించారు. కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, కడ సభ్యులు రామచంద్ర, సుగుణమ్మ, సంతోష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్నదృశ్యం

బంగారు నెమలి వాహనంపై...
విహరించిన గణనాధుడు

కాణిపాకం, ఆగస్టు 29 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి ఉభయదేవేరులతో కలసి గణనాధుడు బంగారు నెమలివాహనంపై కాణిపాకం గ్రామ పురవీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం, చినకాంపల్లె, కొత్తపల్లె, చిగరపల్లె, అగరంపల్లె, వడ్రాంపల్లె, దామరకుంట, కురప్పల్లె, గ్రామాదుల రెడ్డి వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు వారు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా అర్చకస్వాములు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం నిర్వహించి చక్కగా అలంకరించి ధూపదీపనైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే రాత్రి స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకారమండపంలో వుంచి వేదపండితుల మంత్రోచ్ఛరణ నడుమ అర్చకులు అలంకరించి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం వివిధరకాల పుష్పాలతో దేదీప్యమానంగా అలంకరించిన బంగారు నెమలివాహనంపై స్వామి అమ్మవార్లను వుంచి మంగళవాయిద్యాలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనల నడుమ ఘనంగా గ్రామ పురవీధుల గుండా ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు, ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, ఏఈఓ రవీంద్రబాబు, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధీర్‌లతో పాటు ఉత్సవ ఉభయదారులు పాల్గొన్నారు.

సీమ జిల్లాల జలదాత...చంద్రన్న!
కరువు నేలపై...
కృష్ణాజలాలాలతో చరిత్ర

- నేడు కుప్పంలో కృష్ణమ్మకు గంగాహారతి - కుప్పంరైతులు.. ప్రజలకు అంకితం

సిఎం చంద్రబాబునాయుడు

కుప్పం, ఆగస్టు 29 ప్రభాతవార్త: కర్నూలు జిల్లా శ్రీశైలం ఎక్కడ.. కుప్పం ఎక్కడ.. సుమారు 730కి.మీ.ల దూరంలో ఉన్న కృష్ణానదీ జలాలను భగీరథ ప్రయత్నంతో కరువునేలపై పారించిన సిఎం చంద్రబాబునాయుడు రాయలసీమ జిల్లాల జలదాతగా మారారు. కరువుకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే రాయలసీమ జిల్లాలు అయిన చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల రైతులు, ప్రజలకు సిఎం చంద్రబాబునాయుడు కృష్ణాజలాలు అందించి సరికొత్త చరిత్రను సృష్టించారు. సాగునీరు అందితే ఆయా ప్రాంతాల్లో వ్యవసాయంతో పాటు ఇతర రంగాలు సైతం అభివృద్ధి చెందుతాయని భావించారు. రైతు కష్టం తెలిసిన రైతుబిడ్డగా హంద్రీ-నీవా కాలువలను కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించి కృష్ణాజలాలను రాష్ట్రంలోనే చిట్టచివరి నియోజకవర్గం అయిన కుప్పం చెంతకు చేర్చి ఈ ప్రాంత రైతుల కన్నీటి' కష్టాలు తుడవబోతున్నారు.

ఏడాదిన్నరలోనే కోట్ల వ్యయం..పనులు పూర్తి :
కుప్పం ప్రాంతంలో సాగు, తాగునీటి కష్టాలు తీర్చేందుకు సిఎం చంద్రబాబునాయుడు 2015-16లో దాదాపు 463కోట్లతో కుప్పం బ్రాంచ్ కెనాల్ (కెబిసి) పనులకు శ్రీకారం చుట్టారు. 2019 జనవరి నాటికి దాదాపు 87శాతం పనులు పూర్తయ్యాయి. అయితే తదనంతరం అధికారంలో వచ్చిన వైఎస్సార్సీ ప్రభుత్వం పనులను ముందుకు తీసుకెళ్లడంలో వైఫల్యం చెందింది. గతేడాది ఫిబ్రవరిలో అప్పటి సిఎం వైఎస్ జగన్ కృష్ణాజలాల విడుదల అంటూ చేసిన హడావిడి నవ్వులపాలై ంది. 2024లో సిఎం చంద్రబాబునాయుడు మరలా బాధ్యతలు చేపట్టాక హెచ్ఎన్ఎస్ఎస్ పనులకు దాదాపు 3890కోట్ల వ్యయం కేటాయించి పనుల పూర్తికి ఆదేశించారు. అటు పు ంగనూరు, ఇటు కుప్పం బ్రాంచ్ కెనాల్ కాలువలకు లైనింగ్ పనులు పూర్తి చేయించారు. దీంతో ఏడాదిన్నర లోపే చివరి పాయింట్ అయిన కుప్పంకు కృష్ణాజలాలు బిరబిరా చేరుకున్నాయి.

సీమలో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు :
కృష్ణాజలాలతో రాయలసీమ ప్రాంతంలో 6.02 లక్షల ఎకరాలకు సాగునీరు అ ందించడమే లక్ష్యంగా కాలువల నిర్మాణ పనులు జరిగాయి. పుంగనూరు బ్రాంచ్ కెనాల్ ద్వారా 37,300 ఎకరాలు, సదుం డిస్ట్రిబ్యూటరీ ద్వారా5400 ఎకరాలు, తంబళ్లపల్లి, వాయల్పాడు డిస్ట్రిబ్యూట రీల ద్వారా 32వేల ఎకరాలు, కుప్పం బ్రాంచ్ కెనాల్ ద్వారా 6300 ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లో 4.02లక్షల మందికి తాగునీరు అందించడంతో పాటు 431 చెరువులను కృష్ణాజలాలతో నింపేలా సిఎం చంద్రబాబు నాయుడు చర్యలు చేపట్టారు. హెచ్ఎన్ఎస్ కాలువల్లో వస్తోన్న కృష్ణాజలాలతో పలమనేరు, కుప్పం, పు ంగనూరు ప్రాంతాల రైతులు, ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

నేడు సిఎం దంపతులచే గంగాహారతి :
కృష్ణాజలాలకు చివరి పాయింట్ అయిన పరమసముద్రం చెరువు ఘాట్ వద్ద శనివారం సిఎం చంద్రబాబునాయుడు, సిఎం సతీమణి నారా భువనేశ్వరి గంగాహారతి నిర్వహించి కృష్ణాజలాలను కుప్పం ప్రాంత రైతులు, ప్రజలకు అంకితం చేయనున్నారు. ఏది ఏమైనా హంద్రీ-నీవా యజ్ఞాన్ని దిగ్విజయంగా పూర్తి చేసిన సిఎం చంద్రబాబునాయుడు పేరు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించారు.

సీఎం గారు...!
ఇప్పటికైనా ఇస్తారా...!

- బిసీ సబ్సిడీ రుణాల కోసం నిరీక్షణ - బ్యాంకుల చుట్టూ లబ్దిదారులు ప్రదిక్షిణలు - 5 నెలల క్రితమే ఎమ్మెల్యేలు మెగా చెక్కులు పంపిణీ- బిసీలకు రుణాలు మంజూరు చేయని బ్యాంకులు



చిత్తూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త: రాష్ట్రంలో గతంలో అధికారం చెలాయించిన వైకాపా ప్రభుత్వానికి ప్రస్తుతం అధికారంలో వున్న కూటమి ప్రభుత్వానికి ఏ మాత్రం తేడా లేదు. గత వైకాపా ప్రభుత్వం అధికారంలో వున్న ఐదేళ్ళ పాటు బిసీలకు బిసీ కార్పొరేషన్ ద్వారా ఎలాంటి సబ్సిడీ రుణాలు మంజూరు చేయలేదు. రాష్ట్రంలో ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గత వైకాపా ప్రభుత్వం బిసీలకు సబ్సిడీ రుణాల మంజూరులో తీరని అన్యాయం చేసిందని, తాము అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది అర్హులైన బిసీలకు బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేసి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తామని హామీ ఇచ్చింది. రాష్ట్రంలో ఏడాది క్రితం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో సిఎంగా బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో బిసీలకు బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు ఫిబ్రవరి, మార్చి నెలల్లో బిసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించారు. ఆ మేరకు మున్సిపల్, మండల స్థాయిలో అధికారులు, బ్యాంకర్లు కలిసి ఇంటర్వ్యూలు నిర్వహించి బిసీ సబ్సిడీ రుణాలు మంజూరు కోసం లబ్దిదారులను ఎంపిక చేశారు. బిసీ సబ్సిడీ రుణాల మంజూరు కోసం లబ్దిదారుల ఎంపిక పూర్తి కావడంతో ఏప్రిల్ 11వ తేదీ డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి పురస్కరించుకుని జిల్లా స్థాయిలో జరిగిన కార్యక్రమంలో బిసీలకు సబ్సిడీ రుణాలు మంజూరు చేశామని, ఈ మేరకు 535 మంది లబ్దిదారులకు 11,58 కోట్ల రూపాయల సబ్సిడీ రుణం మంజూరు చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు మెగా చెక్కులు పంపిణీ చేశారు. బిసీ సబ్సిడీ రుణాల కోసం లబ్దిదారుల ఎంపిక పూర్తి కావడం, అధికారులు ఎంపిక చేసిన జాబితాలో తమ పేరు వుండటం, జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యేలు కలిసి మెగా చెక్కును పంపిణీ చేయడంతో బ్యాంకుల నుండి బిసీ సబ్సిడీ రుణం మంజూరు అయ్యిందని లబ్దిదారులు ఆశల పల్లకిలో విహరించారు. అయితే బిసీ సబ్సిడీ రుణాల కోసం ఎంపికైన లబ్దిదారులు తమకు రుణం మంజూరు చేసిన బ్యాంకు వద్దకు వెళ్ళి బ్యాంకు అధికారులను కలిసి తనకు బిసీ సబ్సిడీ రుణం మంజూరు అయ్యిందని ఈ మేరకు గ్రౌండింగ్ చేయాలని కోరితే అదంతా ఉత్తుత్తి పథకాలని అలాంటి రుణాలు మంజూరు చేయడానికి కాదని, కేవలం పత్రికల్లో ప్రచురించడానికి మాత్రమే పనికి వస్తాయని స్పష్టం చేయడంతో బిసీ సబ్సిడీ రుణాలకు ఎంపికైన లబ్దిదారులు ఖంగు తినాల్సిన పరిస్థితి ఏర్పడింది. బిసీ సబ్సిడీ రుణాలకు సంబంధించి లబ్దిదారులకు మెగా చెక్కులు అందించి ఐదు నెలలు కావస్తున్నా జిల్లాలో ఇప్పటి వరకు ఒక్క బిసీ సబ్సిడీ రుణం మంజూరు కాలేని పరిస్థితి నెలకొంది. దీనిపై ఒకొక్క బ్యాంకు ఒకొక్క తరహాలో స్పందిస్తోంది. ప్రభుత్వం ముందస్తు సబ్సిడీ విడుదల చేస్తోందని చెప్పిందని అయితే ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు సబ్సిడీ మంజూరు కాకపోవడంతో తాము రుణాలు గ్రౌండింగ్ చేయలేదని ఒక బ్యాంకు చెబితే ప్రభుత్వం ఈ సబ్సిడీ రుణాలను గ్రౌండింగ్ చేయవద్దని స్పష్టం చేయడంతో తాము ఎక్కడా బిసీ సబ్సిడీ రుణాల గ్రౌండింగ్‌కు వెళ్లడం లేదని మరొక బ్యాంకు పేర్కొంటోంది. జిల్లాలో బిసీ సబ్సిడీ రుణాల మంజూరు కోసం బ్యాంకులతో మాట్లాడి చర్యలు తీసుకోవాల్సిన కలెక్టర్‌తో పాటు బిసీ కార్పొరేషన్ ఇడిలు దీనిపై స్పందించడం లేదు. బిసీ సబ్సిడీ రుణాలు మంజూరు అయిన బిసీలు మాత్రం బ్యాంకులు సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తాయనే ఆశలో రుణం మంజూరైన బ్యాంకుల చుట్టూ గత ఐదు నెలలుగా ప్రదిక్షిణలు చేస్తూనే వున్నారు. ఈ క్రమంలో జిల్లాలో కుప్పం పర్యటనకు శుక్రవారం వస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ విషయంపై స్పందించి అసలు బిసీలకు సబ్సిడీ రుణం ఇస్తున్నారా! ఇవ్వడం లేదా! చెప్పాల్సిన అవసరం వుంది. అలాగే ఇప్పటికే రుణాలకు సంబంధించి లబ్దిదారులకు మెగా చెక్కులు పంపిణీ చేసి ఐదు నెలలు పూర్తి కావస్తుండటంతో బ్యాంకులు బిసీ సబ్సిడీ రుణాల గ్రౌండింగ్‌కు సంబంధించి సత్వరం చర్యలు తీసుకోవాలల్సిన అవసరం ఎంతైనా వుంది.

చిత్తూరు అభివృద్ధికి... కలసికట్టుగా అడుగులు : ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గురజాల, మేయర్ అముద తదితరులు

చిత్తూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త: రాజకీ యాల కు అతీతంగా చిత్తూరు అభివృద్ధికి కలసి కట్టుగా ప్రతి ఒక్కరు అడుగులు వేయాలని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు అన్నారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లోని సమావేశభవనంలో మేయర్ అముద అధ్యక్ష తన శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావే శంకు హాజరైన ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు మాట్లాడుతూ చిత్తూరు నగరంను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో తాను రాజకీయాల్లోకి వచ్చానని, ప్రస్తుతం తాను అదే చేస్తున్నానని, తనకు ఎన్ని అటంకాలు, విమర్శలు ఎదురైనా రోడ్ల విస్తరణ, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను పక్కాగా చేపట్టి పూర్తి చేయడానికి కృషి చేస్తున్నానన్నారు. రోడ్లు, ఇతర మౌళిక సౌకర్యాలు మెరుగ్గా వుంటేనే నగరాలు అభివృద్ధి చెందుతాయని, చిత్తూరు నగరంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రైవేటు సంస్థలు, వ్యక్తులు పెట్టుబడులు పెట్టేలా నగరంను తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. నగర పరిధిలో ప్రధాన రహదారులను అభివృద్ధి చేసి కూడళ్ళను సుందరీకరణ చేయాలని దీనికోసం ప్రతి ఒక్కరు కలసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. నగర పరిధిలో ప్రధాన రహదారుల విస్తరణ కోసం సంబంధిత స్థల యాజమానులతో స్థానిక కార్పొరేటర్లు చర్చించి వారికి అవగాహన కల్పించాలన్నారు. ఇద్దరు డిప్యూటీ మేయర్ల ఆధ్వర్యంలో కార్పొరేటర్లు కమిటీగా ఏర్పడి స్థల యాజమానులకు అవగాహన కల్పించి రోడ్ల విస్తరణ కార్యక్రమంను వేగవంతం చేయాలన్నారు. నగర పరిధిలోని నీవా నదికి సంబంధించిన కల్వర్టులు, బ్రిడ్జిల నిర్మాణానికి రూ.1.30 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. మేయర్ అముద మాట్లాడుతూ చిత్తూరు నగర అభివృద్ధికి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అన్ని రకాల పనులకు సభ్యులంతా కలసికట్టుగా మద్దతు ఇవ్వాలన్నారు. డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్ మాట్లాడుతూ చిత్తూరు నగర అభివృద్ధికి ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రధాన రహదారుల విస్తరణ, అభివృద్ధి పనులకు వైకాపా మద్దతు వుంటుందని, ఈ విషయంతో రాజకీయాలకు అతీతంగా అభినందిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు సమస్యలపై అడిగిన పలు ప్రశ్నలకు కమీషనర్ నరసింహప్రసాద్ సమాధానాలు చెప్పారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్లు ఆర్.చంద్రశేఖర్, రాజేష్ కుమార్‌రెడ్డిలు, సహాయ కమీషనర్ ఎ.ప్రసాద్, కార్పొరేటర్లు, కో-అప్షన్ సభ్యులు, నగర పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

మాఢవీధుల్లోని గ్యాలరీల్లో
సాఫీగా ప్రవేశనిష్క్రమణలు చూడాలి

-మాఢవీధుల తనిఖీల్లో అదనపు ఈఓ వెంకయ్యచౌదరి

తిరుమల,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల దేవునికి సెప్టెంబర్ 24నుండి మొదలుకానున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో సామాన్యభక్తులకు విస్తృత ఏర్పాట్లుచేస్తున్నట్లు టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో ఉదయంరాత్రి జరిగే స్వామివారి వాహనసేవల వీక్షణకు అశేషసంఖ్యలో భక్తులు మాఢవీధుల్లోని గ్యాలరీల్లో వేచిఉంటారని,వారికి చిన్నపాటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. గ్యాలరీల్లోకి సాఫీగా చేరుకునేలా,తిరిగి వెలుపలకు వెళ్ళేలా ప్రవేశనిష్క్రమణ ద్వారాలు ఉండాలన్నారు. సాలకట్ల బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, భక్తుల రద్దీ, భద్రత అంశాలపై శుక్రవారం ఉదయం మాఢవీధులను ఆధికారులతో కలసి వెంకయ్య చౌదరి తనిఖీ చేశారు. గరుడసేవరోజు భక్తుల నియంత్రణ,ప్రతి ఒక్కరికీ స్వామివారి దర్శనభాగ్యం కల్పించాలన్నారు. భక్తులను ఆకట్టుకునేలా శ్రీవారి ఆలయం, తిరుమలలోని పలు ముఖ్యకూడళ్లను సర్వాంగసుందరంగా అలంకరించాలన్నారు.

నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు : కమిషనర్

తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 29 ప్రభాతవార్త: అలిపిరి, రుయా పరిసర ప్రాంతాల్లో వాహన చోదకులకు, భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన పిర్యాదులు మేరకు శుక్రవారం రుయా హాస్పిటల్ నుండి అలిపిరి, జూ పార్కు మార్గంలో ఫుట్ పాత్, రోడ్ల పైన ఉన్న తోపుడు బండ్లు, పసుపు కుంకుమ వ్యాపారాలను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. అక్కడ వ్యాపారం చేస్తున్న వారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అలిపిరి వద్ద తోపుడు బండ్లు, టిఫిన్ షాపులు, పసుపు కుంకుమ అమ్మేవారు ఫుట్ పాత్ లు, రోడ్లపై వ్యాపారాలు చేయడం నడిచే వెళ్ళే వారు, వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారనే పిర్యాదులు వస్తున్నాయని అన్నారు. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సమన్వయం చేసుకుని వ్యాపారం చేస్తున్న వారిని గుర్తించాలని అన్నారు. వ్యాపారస్థులకు ప్రత్యేకంగా వెండింగ్ జోన్ ఏర్పాటు చేసి అక్కడ వ్యాపారాలు చేసుకునేలా చేస్తే ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని అన్నారు. ఆదిశగా చర్యలు చేపట్టాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట డి.ఈ. మధు, ఏసిపి మధు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

ఎస్‌కేఆర్ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం

గూడూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త: గూడూరులోని ఎస్‌కెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగ అధ్యాపకురాలు డాక్టర్ ఝాన్సీ వాణి ఆధ్వర్యంలో తెలుగు కవి గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చెన్నూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ టివి శ్రీధర్ ముఖ్య అతిధిగా పాల్గొని తెలుగు యొక్క గొప్పదనం, తెలుగు భాషలో మనం పొందే వివిధ రకాల సాహిత్యానందాలను విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శివప్రసాద్ మాట్లాడుతూ సంభాషణకు, భావవ్యక్తీకరణకు తెలుగు ఎంతో మధురంగా ఉంటుందని,ఎంతోమంది తెలుగు సాహిత్యానికి సేవ చేశారని అందులో గిడుగు చెప్పుకోదగిన వ్యక్తులలో ప్రముఖులని తెలిపారు.

ఉపాధ్యక్షులుగా ప్రమాణం చేసిన కోలా



శ్రీకాళహస్తి,ఆగస్టు 29 ప్రభాతవార్త: రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడుగా శ్రీకాళహస్తికి చెందిన కోలా ఆనంద్‌కుమార్ శుక్రవారం బిజెపి పార్టీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసారు. ఈ కార్యక్రమాలను బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి శివప్రకాష్ జి. రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్‌ల సమక్షంలో అభిమానులు వెంటరాగా ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసారు.ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలో కేంద్ర సహాకారం ఆపారమైనదన్నారు. ఈ సందర్భంగా అతిధులుపార్టీ పెద్దలకు కోలా ఆనంద్‌కుమార్ శ్రీకాళహస్తీశ్వరుని తీర్థ ప్రసాదాలను అందించారు. ప్రత్యేక పూజలు జరిపిన కండువాలతో సత్కరించారు. ఇప్పటికే శ్రీకాళహస్తిలో బిజెపి పార్టీకి గణనీయమైన సభ్యత్వం కల్పించామని రాబోవు రోజుల్లో ఇంకా పార్టీని బలోపేతం చేయటానికి కృషి చేస్తామని ప్రమాణ స్వీకారం సందర్భంగా వివరించారు. నేడు రాష్ట్రంలో ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహాకారాలను వివరించుటకు వార్డు స్థాయి సమావేశాలు జరుపుతామని కోలా ఆనంద్ వివరించారు.తనపై నమ్మకం ఉంచిన పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

జి.గొల్లపల్లెలో విజృంభించిన అతిసార!

-40 మంది తీవ్రమైన విరోచనాలతో అస్వస్థత -8 మందిని చిత్తూరు, అరగొండ ఆస్పత్రులకు తరలింపు

తవణంపల్లె, ఆగస్టు 29 ప్రభాతవార్త: మండలంలోని జి.గొల్లపల్లె గ్రామంలో అతిసార వ్యాధి ఒక్కసారిగా విజృంభించడంతో సుమారు 40 మంది తీవ్రమైన విరోచనాలలో అస వ్యస్థతకు గురయ్యారు. గ్రామంలో జరిగిన ఉత్సవాల సందర్భంగా ప్రసాదాలను తినడం వల్ల శుక్రవారం సాయంత్రం నుండే పలువురికి విరేచనాలు అయినట్లు తెలుస్తోంది. శుక్రవారం ఉదయానికి గ్రామంలోని సుమారు 40 మందికి పైగా తీవ్రమైన విరోచనాలతో అస్వస్థతకు గురయ్యారు. దీనితో మండల వైద్యాధికారులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మోహన్‌వేలుల ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది శుక్రవారం ఉదయం నుండి స్థానిక ఎంపీపీ పాఠశాలలో ప్రత్యేక వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్యచికిత్సలు అందించారు. ఈసందర్భంగా పరిస్థితి తీవ్రంగా వుండడంతో వంశీ, సరసమ్మ, జయమ్మలను అరగొండ అపోలో ఆస్పత్రికి అత్యవసర వైద్యసేవల నిమిత్తం తరలించారు. అలాగే సక్కుబాయి, శ్యామల, నాగరాజు, జీవరత్నం, టి.పుష్పలను చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న వెంటనే చిత్తూరు క్షయవ్యాధి నివారణాధికారి, అదనపు డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ వెంకట ప్రసాద్ జి.గొల్లపల్లె గ్రామానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. వ్యాధి సోకినవారి వారి వివరాలు, వారి పరిస్థితిని పరిశీలించి వైద్యచికిత్సలు అందించారు. అలాగే గ్రామంలో మంచినీటి పథకాలను క్లోరినేషన్ చేయించడంతో పాటు మురుగునీటి కాల్వలను శుభ్రం చేయించారు. వ్యాధి ప్రబలకుండాఆ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డాక్టర్ వెంకట ప్రసాద్ వైద్యులు, సిబ్బందితో కలసి ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. గ్రామంలో ఒక్కసారిగా 40 మందికి పైగా విచనాలు కావడంతో ఏమైందోనని గ్రామస్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వైద్యాధి కారులు గ్రామంలో మంచినీటి శాంపిళ్ళను, వ్యాధికి గురైన వారి విరోచనాల శాంపిళ్ళను సేకరించారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రాజశేఖర్, సుబ్రమణ్యంరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రాష్ట్రాల మధ్య...పోలీస్‌శాఖ సహకారం మరింత బలోపేతం

-సైబర్‌మోసాల కట్టడిపై సమన్వయంతో పనిచేద్దాం -తిరుపతిలో డిజిపి హరీష్‌కుమార్‌గుప్త

తిరుపతి,ఆగస్టు 29ప్రభాతవార్త: పోలీస్ శాఖ పనితీరు బలోపేతం, సమాజంలో ఎదురవుతున్న సవాళ్ళను ధీటుగా సమన్వయంతో ఎదుర్కొనేందుకు ప్రాంతీయ పోలీసు సమన్వయ కమిటీ (ఆర్‌పిసిసి)సమావేశం ద్వారా భవిష్యత్తులో రాష్ట్రాల మధ్య సహకారం మరింత బలోపేతం అవుతుందని రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ గుప్త పేర్కొన్నారు. అందరి నుండి వచ్చే సూచనలు, సలహాలతో ప్రజల భద్రత పట్ల మరింత స్పష్టత,పరిరక్షణలో సమగ్ర ఫలితాలు సాధ్యమవుతాయని డిజిపి అభిప్రాయం వ్యక్తం చేశారు. రోజురోజుకూ తీవ్రమవుతున్న సైబర్‌నేరాలు, ఆర్థిక మోసాల నియంత్రణపై పోలీసుశాఖ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని అన్ని రాష్ట్రాలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.తిరుపతిలో శుక్రవారం ప్రాంతీయ పోలీసు సమన్వయ కమిటీ (ఆర్‌పిసిసి)సమావేశం జరిగింది. తెలుగురాష్ట్రాల డిజిపిలు, అదనపు డిజిలతోబాటు తమిళనాడు, కర్నాటక, కేరళ, కేంద్రపాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్,లక్షద్వీప్, పుదచ్చేరిలకు చెందిన సీనియర్ పోలీసు అధికారులు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు బిఎస్ఎఫ్, సిఆర్‌పిఎఫ్, సిబిఐ, ఎన్ఐఎ,ఎన్‌సిబి, ఇడి,ఎఫ్ఆర్ఆర్ఓ, ఐడి,డిఆర్ఐ,ఐ4సిలకు సంబంధిం చిన పోలీసు అధికారులు,అనంతపురం రేంజి డిఐజి షీముషి భాజ్‌పేయి, తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు సమన్వయకమిటీ సమావేశంలో పాల్గొన్నారు.

నేటి నుండి స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ

గుడిపాల, ఆగస్టు 29 ప్రభాతవార్త: మండల వ్యాప్తంగా శనివారం నుండి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని తహసిల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాసులు విలేకరుల, రేషన్ షాపుల డీలర్లతోసమావేశం నిర్వహించారు. శనివారం నుండి రేషన్‌షాపు డీలర్ల పరిధిలో స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని తహసీల్దార్ ఆదేశించారు.

సిఎం పర్యటన జయప్రదం చేయాలి

రామకుప్పం, ఆగస్టు 29 ప్రభాతవార్త: శనివారం కుప్పంలో జరిగే సిఎం చంద్రబాబునాయుడు పర్యటనను పార్టీ శ్రేణులు, కార్యకర్తలు జయప్రదం చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి కోరారు. కార్యక్రమంలో నేతలు నరసింహులు, సీతారెడ్డి, ఆంజనేయరెడ్డి, రామార్తి, చిన్నిస్వప్న, చలపతి, సుల్తాన్ గుర్రప్ప, వెంకటరామగౌడ, రఫీ, రామకృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

పరమహంస యోగానందలో తెలుగుభాష దినోత్సవం

శాంతిపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త: స్థానిక పరమహంస యోగానంద విద్యాలయంలో తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా విద్యార్థులు తెలుగు కవులు, రాజుల వేషధారణతో అలరించారు. ప్రిన్సిపాల్ ఆజాద్ హుసేన్, వైస్ ప్రిన్సిపాల్ పార్థివులు తెలుగుభాష ప్రాధాన్యత, క్రీడల గురించి వివరించారు. కార్యక్రమంలో కోటేశ్వరరావు, ఆదినారాయణ, ప్రతాప్ విశ్వనాథ్, సంతోష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

కల్లూరు, ఆగస్టు 28 ప్రభాతవార్త: పులిచెర్ల మండలం మంగళంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం హెచ్‌ఎం. ప్రజాపుల్ల అధ్యక్షతన పాఠశాల కమిటీ చైర్మన్ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేంద్ర, రజిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కాణిపాకం ఆలయానికి మూడు టన్నుల కూరగాయల వితరణ

కాణిపాకం, ఆగస్టు 29 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంకు భక్తులు శుక్రవారం మూడు టన్నుల కూరగాయలను విరాళంగా అందజేశారు. కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నప్రసాద వితరణకోసం అవసరమైన మూడు టన్నుల వివిధ రకాల కూరగాయలను హైదరాబాద్‌కు చెందిన సుబ్రమణ్యం, సంధ్యారాణిలు ఆలయానికి అందజేశారు.వీటిని ఆలయ ఈఓ. కె.పెంచల కిషోర్,అన్నదానం ఇన్‌ఛార్జి తిరుమలగిరిలకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు.

సమగ్ర భూ వివరాల కోసమే రీ సర్వే

కల్లూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త: సమగ్ర వివరాల కోసమే రీ సర్వే కార్యక్రమం చేపట్టారని తాసిల్దార్ జయసింహ అన్నారు. పులిచెర్ల మండలం దేవళం పేట గ్రామ సచివాలయంలో శుక్రవారం రీ సర్వే పై గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ఎల్లప్ప, గ్రామ సర్వేయర్ హరి ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నాలు

– పట్టించుకోని అధికారులు !!

వి.కోట, ఆగస్టు 29 ప్రభాతవార్త: వాణిజ్య కేంద్రమైన వి.కోట పట్టణ సరిహద్దులో కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిపై కొందరు కన్నేశారు. యధేచ్ఛగా కబ్జా చేసే యత్నాల్లో ఉన్నారు. అయితే సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. పట్రపల్లి రెవెన్యూ సర్వే నెం 376లో 123.43 ఎకరాల ప్రభుత్వ అనాధీన భూమి ఉంది. ఇది కర్ణాటక సరిహద్దు పక్కనే ఉండడంతో కర్ణాటక ప్రభుత్వం వారి ప్రాంతంలో మార్కెట్ నిర్మిస్తోంది. అయితే ఇదే సమయంలో ఆంధ్ర సరిహద్దుల్లో ఉన్న భూమిపై కొందరు కన్నేసి ఆక్రమణ చదును చేస్తున్నారు. ఇక్కడ కళ్యాణ మండపం నిర్మించే యత్నాల్లో ఉన్నట్లు సమాచారం. పైసా పెట్టుబడి లేకుండా ప్రభుత్వ భూమిని కాజేసేయత్నాలు జరుగుతుండడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూముల్ని రక్షించాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ఈ ప్రభుత్వ భూమిలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరుతున్నారు. మరి ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
సింగల్ విండో డైరెక్టర్ పగడాల రమణ

పుంగనూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శుక్రవారం డిసిసిబి బ్యాంక్ ఖాతాదారుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి బోర్డు చైర్మన్ పగడాల రమణ అధ్యక్షత వహించారు. పుంగనూరు డిసిసిబి బ్యాంక్ చీఫ్ మేనేజర్ రాధా రాణి, బ్యాంక్ పుంగనూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకట్రాముడు కార్యకలాపాలను వివరించారు. రైతులకు రూరల్ లోన్స్ మార్జిన్ లోన్లు రూ.3 లక్షల నుండి రూ.5 లక్షల వరకు, ట్రేడర్స్ లోన్లు రూ.50 వేల నుండి రూ.3 లక్షల వరకు 12 వడ్డీతో మంజూరు చేస్తామన్నారు. అలాగే ప్రతిరోజూ బంగారు ఆభరణాలపై అప్పులు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులకు పంట రుణాలు ఒక లక్ష రూపాయల నుండి ఐదు లక్షల వరకు సహకార సంఘాల ద్వారా అందిస్తామని వెల్లడించారు. పీఎం సూర్యఘర్ పథకం కింద కనీసం రూ.2 లక్షల నుండి గరిష్ఠం రూ.15 లక్షల వరకు 12 వడ్డీతో లోన్లు ఇస్తామని చెప్పారు. అలాగే పీఎం ఇన్సూరెన్స్ పాలసీ కింద సంవత్సరానికి కేవలం రూ.436 చెల్లిస్తే సరిపోతుందని, ఇది 18 నుంచి 50 ఏళ్ల లోపు వారికి వర్తిస్తుందని వివరించారు. అటల్ పెన్షన్ యోజనలో 18 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు గల వారు కనీసం 20 సంవత్సరాలు చందా చెల్లిస్తే రూ.1000 నుంచి రూ.5000 వరకు పెన్షన్ పొందవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ సూపర్వైజర్ శ్రీకాంత్, సంఘ డైరెక్టర్ శ్రీనాథ్ రెడ్డి, కోలాట వెంకటరమణతో పాటు రైతులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి సుడిగాలి పర్యటన.. కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ

పెద్దపంజాణి ఆగస్టు 29 ప్రభాతవార్త: ఎమ్మెల్యే ... సుడిగాలి పర్యటన నిర్వహించారు.తెలుగు దేశం ... నాయకులు శంకరప్ప గృహప్రవేశ కార్యక్రమానికి ... సంపల్లి గ్రామానికి చెందిన పార్టీ యూనిట్ ఇంచార్జ్ ... ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ... చెప్పారు.అనంతరం అమ్మరాజుపల్లికి చెందిన మాజీ ... వారిస్వగృహం చేరుకుని రెడ్డెప్పరెడ్డి చిత్రపటానికి ... ధైర్యం చెప్పారు.సీనియర్ నాయకులు క్రిష్ణప్ప అనారోగ్యంతో మృతిచెందగా వారికుటుంబీకులను సైతం పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో.సర్పంచ్ సర్వజ్ఞ నాయకులు మురహరి రెడ్డి,సుధాకర్ రెడ్డి, చలపతి, ,శ్రీరాములు,జయరాం రెడ్డి,నాగరాజు రెడ్డి,భానుప్రతాప్ రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి,వేమారెడ్డి, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

సుబ్రమణ్యం స్వామి ఆశ్రమంలో అన్నదానం

శ్రీకాళహస్తి,ఆగస్టు 29 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పాలెంవెల్లోని సుబ్రమణ్యం స్వామి ఆశ్రమంలో శుక్రవారం ఎన్‌ఆర్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఇర్ల రాజా జన్మదిన సందర్భంగా సాధువులు,బాటసారులు, ప్రయాణీకులకు భారీ ఎత్తున అన్నదానం జరిపారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని సుబ్రమణ్యం స్వామికి విశేష పూజలు, అభిషేకాలు,అలంకారాలు జరిపారు. అంబలి స్వామి సారథ్యంలో భజనలు జరిపారు. రాజాను ఆశీర్వదిస్తూ స్వామికి మొక్కుకున్నారు.అలాగే పలు చోట్ల ఇర్ల రాజా మాదిగ సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు.

తెలుగుభాషకు గిడుగు రామమూర్తి సేవలు అనిర్వచనీయం

శ్రీకాళహస్తి,ఆగస్టు 29 ప్రభాతవార్త: తెలుగుభాషకు గిడుగు రామమూర్తి అందించిన సేవలు అనిర్వచనీయం అని తెలుగుదేశం కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఎం.ఉమేష్‌రావు అన్నారు. శుక్రవారం ఎన్‌టీఆర్ నగర్‌లోశ్రీ సరస్వతి బాయి పురపాలక ప్రాథమిక పాఠశాలలో గిడుగు రామమూర్తి జయంతిని తెలుగుభాషాదినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఉమేష్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉమేష్‌రావుతో పాటు డాక్టర్ జి.రఘురాముల్నారి మిస్త్రీరెడ్డి, భీమాల భాస్కర్ ముదిరాజ్, మునిరాజా యాదవ్, వజ్రం కిషోర్, సయ్యద్ చాంద్‌బాషా, కోట చంద్రశేఖర్ మరళినాయుడు, మణి, సంజయ్ మురళీ కృష్ణ, గజాల భరత్, కృష్ణమూర్తి, భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్‌కుమార్,ఉపాధ్యాయులు ప్రసూన, దివ్య, వెంకటలక్ష్మమ్మ,లావణ్య,లత పాల్గొన్నారు.

రోజుకు గంట పాటు క్రీడలు

చిత్తూరుహెల్త్, ఆగస్టు 29 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు ప్రతి రోజు ఒక్క గంట పాటు క్రీడలకు వెచ్చిస్తే ఆరోగ్య సమాజం ఆవిష్కరించుకోవచ్చునని జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ అధికారి బాలాజీ పేర్కొన్నారు. చిత్తూరు ప్రభుత్వ బిఎస్ కన్నన్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ అధికారి బాలాజీ హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎదో ఒక్క క్రీడను క్రమం తప్పకుండా ఆడితే ఆరోగ్యంగా వుంటారని, ఈ విషయంను ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలన్నారు. జిల్లా నెహ్రూ యుక కేంద్రం కో-ఆర్డినేటర్, జిల్లా యువజన అధికారి ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ ఖేలే ఇండియా పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ ధ్యాంచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థకు చెందిన కోచ్‌లు శరత్, రఫీ, మై భారత్ సిబ్బంది రాజకుమారి, హరీష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగుభాష దినోత్సవం

కుప్పం, ఆగస్టు 29 ప్రభాతవార్త: మున్సిపల్ పరిధి సామగుట్టపల్లి యుపి స్కూల్‌లో శుక్రవారం తెలుగుభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గిడుగు పంతులు చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఉపాధ్యాయులు గాలి సురేష్ తెలుగుభాష ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.

ఘనంగా వినాయక విగ్రహాల నిమజ్జనం

వి.కోట, ఆగస్టు 29 ప్రభాతవార్త: వినాయక చవితి సందర్భంగా స్థానికంగా ఏర్పాటుచేసిన పది వినాయక ప్రతిమలను శుక్రవారం మేళతాళాలు, డప్పులహోరు మధ్య ఘనంగా నిమజ్జనంకు తరలించారు. విగ్రహాలను ఊరేగించి స్థానిక పట్రపల్లి చెరువులో నిమజ్జనం చేశారు.ఎలాంటిఅవాంఛనీయసంఘటనలు జరగకుం డా పోలీసులు బందోబస్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి: ఇద్దరికి గాయాలు

కాణిపాకం, ఆగస్టు 29 ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో మహిళ అక్కడిక్కడే మృతి చెందగా ఇద్దరు వ్యక్తులు గాయాలైన సంఘటన కాణిపాకం పోలీసుస్టేషన్ పరిధిలోని తిరుపతి-బెంగుళూరు సిక్స్‌లేన్ రోడ్డు తిరువణంపల్లె రోడ్డు వద్ద శుక్రవారం సాయంత్రం జరిగింది. కాణిపాకం ఎస్సై నరసింహులు కథనం మేరకు వివరాలిలావున్నాయి. ఐరాల మండలం చిగరపల్లెకు చెందిన ప్రమీల, ఇంద్రాణి అనే మహిళలు ఇద్దరు హైవే పనుల కోసం వెళ్ళి తిరువణంపల్లె వద్ద రోడ్డు డివైడర్‌లో గడ్డిని కత్తిరిస్తుండగా తిరుపతి నుండి బెంగుళూరు వెళుతున్న ప్రయివేటు అంబులెన్స్ వేగంగా వారిపైకి దూసుకువచ్చి రోడ్డు పనుల కోసం రెడ్ కోన్‌లను తీసుకువచ్చిన ఈచర్ వ్యాన్‌ను డీకొని బోల్తాపడింది. దీనితో రోడ్డు పనులు చేస్తున్న ప్రమీల అక్కడిక్కడే మృతి చెందింది. అలాగే మరో మహిళ ఇంద్రాణి, అంబులెన్స్ డ్రైవర్‌లు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన ఇరువురిని చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరసంహులు తెలిపారు.

క్రీడాకారిణి అక్షయ నేటి యువతకు ఆదర్శం : ఎమ్మెల్యే

పలమనేరు టౌన్,ఆగస్టు 29 ప్రభాతవార్త: క్రీడాకారిణి అక్షయ నేటి యువతకు ఆదర్శమని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి తెలిపారు.శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో క్రీడాకారిణి అక్షయను ఎమ్మెల్యే అమరనాథరెడ్డి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలపట్ల అక్షయకు ఉన్న ఆసక్తి ఆమెను ఈ స్థాయికి తీసుకువచ్చిందని తెలిపారు. స్థానిక వారి అయిన అక్షయ భారత జట్టు రగ్బీ క్రీడలో చాంపియన్‌షిప్ స్థాయికి వెళ్ళడం నేటి యువతకు ఆదర్శమని తెలిపారు.ఈ కార్యక్రమంలో రమేష్, మోహన్, శ్రీధర్, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

పెన్షన్‌లపై వైకాపా తప్పుడు ప్రచారాలు సరికాదు

-ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పలమనేరు,ఆగస్టు 29ప్రభాతవార్త: నూతన స్మార్ట్ కార్డులలో రేషన్ దుకాణాలలో సాంకేతిక సమస్యలు దూరం కావడం జరుగుతుందని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి తెలిపారు.పట్టణంలోని భజంత్రి వీధిలో శుక్రవారం ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందడానికై నూతన సాంకేతికతను ప్రభుత్వం తీసుకువచ్చిందని,అందులో భాగంగా ఇప్పటికే వాట్సప్ సేవలు,స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకురావడం జరిగిందని తెలిపారు.స్మార్ట్ రేషన్ కార్డులతో సాంకేతిక సమస్యలు దూరం కావడంతో పాటు సకాలంలో రేషన్ సరుకులు తీసుకునే వీలుంటుందని తెలిపారు.నియోజకవర్గంలో సుమారు 95770 స్మార్ట్ కార్డులు రావడం జరిగిందన్నారు. నియోజవర్గంలో రూ.8 కోట్లతో విద్యార్థులకు నూతన వసతి గృహాలను నిర్మించనున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్‌వి.బాలాజీ,తహసీల్దార్ ఇన్బనాదన్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుకు గిడుగు... క్రీడలకు ధ్యాన్ చంద్!

చౌడేపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త: తెలుగు భాషకు గిడుగు రామమ్మూర్తి గొడుగు పడితే క్రీడలకు ధ్యాన్‌చంద్ ఊపిరి పోశారని పలువురు కొనియాడారు. తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవాలను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా పాఠశాలల్లో పలు కార్యక్రమాలు చేపట్టారు. చౌడేపల్లి, చారాల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యానోపాధ్యాయులు నాగరాజరెడ్డి, రేణుకల ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. గిడుగు రామమ్మూర్తి, ధ్యాన్‌చంద్‌లో జీవిత విశేషాలను గురించి వివరించారు. ముఖ్యంగా విద్యార్థుల వివిధ దుస్తుల వేషధారణ చూపరులను ఆకట్టుకొంది.

పెద్దిరెడ్డి ఆశీస్సులందుకొన్న ప్రకాష్‌రెడ్డి

చౌడేపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త: మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు రవిచంద్రారెడ్డి తనయుడు ప్రకాష్‌రెడ్డి ఇటీవల ఎంబిబిఎస్‌లో ర్యాంకు సాధించి, సీటు సంపాధించాడు. ఈనేపద్యంలో మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీస్సు లందుకొన్నాడు. తిరుపతిలోని పెద్దిరెడ్డి నివాసంలో ప్రకాష్‌రెడ్డిని అభినందించి, వైద్యవృత్తిలో రాణించి సమాజానికి సేవలందించాలన్నాడు.

ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తే కఠిన చర్యలు

చౌడేపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త: ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని తహశీల్దార్ పార్వతి అన్నారు. మండలంలోని గడ్డంవారిపల్లి పంచాయతీలో 92-1ఎలో కొంతమేర స్థలాన్ని దురాక్రమణకు గురైందని తహశీల్దార్ ఆదేశాల మేరకు విఆర్వో జీవనజ్యోతి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసారు. వాగు, వంక, చెరువులు, ప్రభుత్వ స్థలాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదన్నారు. రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టుల అక్రిడేషన్ మరో 3 నెలలు పొడిగింపు

చిత్తూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త:

జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాల పరిమితిని మరో మూడు నెలల పాటు పొడిగిస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

జడ్పీ పిఎఫ్ రుణాల చెల్లింపులో జాప్యం కట్టడి

చిత్తూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త:

జడ్పీ పిఎఫ్ తుది మొత్తాల చెల్లింపులో నెలకొంటున్న తీవ్ర జాప్యంను నివారించాలని రాష్ట్రోపాధ్యాయ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. జడ్పీ డిప్యూటీ సిఇఓ ఛాంబర్‌లో డిప్యూటీ సిఇఓ వెంకట నారాయణను శుక్రవారం ఎస్టీయు నాయకులు కలిసి జడ్పీ పిఎఫ్ రుణాల తుది మొత్తాలు చెల్లింపులు జరుగుతున్న జాప్యంపై చర్చించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటామోహన్ డిప్యూటీ సిఇఓతో మాట్లాడుతూ తమ జీతాల నుండి నెల నెల పొదుపు చేసుకున్న మొత్తాల నుండి అవసరానికి రుణాలు పొందాలన్నా ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీయు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మదన్మోహన్‌రెడ్డి, మోహన్‌యాదవ్, నాయకులు దేవరాజులురెడ్డి, చంద్రన్, శేఖర్, వాసు, బాలచంద్రారెడ్డి, అమరనాథ్‌రెడ్డి, గుణశేఖర్, ఢిల్లీబాబు, భరత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

ఘనంగా తెలుగుభాషా దినోత్సవ వేడుకలు

చిత్తూరురూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త: చిత్తూరు పట్టణం, సంతపేటలోని బృందావన్ సీనియర్ సెకండరీ పాఠశాల నందు శుక్రవారం పాఠశాల వ్యవస్థాపకులు శైలజ, డైరెక్టర్ ప్రియ తేజల ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ పండుగ వాతావరణంలో ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

డా.అంబేద్కర్ జాతీయ ప్రతిభ అవార్డు

చిత్తూరురూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త: చిత్తూరు నగరం, రుక్మిణి క్రిష్ణస్వామి విద్యాలయ జూనియర్ కళాశాల విద్యార్థిని వి. ఉదయశ్రీ డాక్టర్ అంబేద్కర్ జాతీయ అవార్డు పథకానికి ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ డికె బద్రీ నారాయణ తెలిపారు. భారత ప్రభుత్వం సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ ఆద్వర్యంలో షెడ్యూల్డ్ కులానికి చెందిన విద్యార్థుల ప్రోత్సాహార్ధం అందించే జాతీయ ప్రతిభ అవార్డుకు ఎంపికైన ఉదయశ్రీ ఎంఈసి గ్రూపులో 1000మార్కులకు గాను 978 మార్కులతో మొదటిస్థానం సాధించడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. సెప్టెంబరు 2న దేశ రాజధాని ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ప్రతిభ అవార్డుతో పాటు రూ.60వేల రూపాయల నగదు అధికారుల చేత అందుకోనున్నట్లు తెలిపారు. విద్యార్థిని ఉదయశ్రీని కళాశాల కరస్పాండెంట్‌తో పాటు ప్రిన్సిపాల్ రమేష్‌బాబు, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

రూ. 37.29లక్షల సిఎం సహాయనిధి పంపిణీ

చిత్తూరురూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త: వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ శుక్రవారం రూ. 37.28లక్షల సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసారు. చిత్తూరు అర్బన్‌లో 12మంది, రూరల్ నందు 8, గుడిపాల మండలంలో 5మందికి చెక్కులను పంపిణీ చేసిననంతరం ప్రతి ఒక్కరితో మాట్లాడి వారి ఆరోగ్యపరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకొన్నారు.నాయకులు వెంకటేష్‌యాదవ్, శంకర్, మోహన్ రాజ్, మంజూష్, శివ, శ్యామ్, మేషక్, ప్రతిభ, నాగలక్ష్మీ, రవినాయుడు, ఉదయ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మాతృభాషను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

– పివికెయన్ కళాశాల ప్రిన్సిపాల్ జీవన్‌జ్యోతి

చిత్తూరురూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త: మన భాష, మన సంస్కృతి మనకు రెండు కళ్లలాంటివని, మాతృభాషను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పివికెయన్ కళాశాల ప్రిన్సిపాల్ జీవన్‌జ్యోతి తెలిపారు. శుక్రవారం వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని కళాశాల ప్రాంగణంలో తెలుగు భాషా దినోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వ హించారు. ముఖ్యఅతిధులుగా విచ్చేసిన అధ్యాపకులు శరశ్చంద్రశేఖర్, సాహితీవేత్త చంద్రకళలు మాట్లాడుతూప్రపంచంలోనే అత్యంత సుందరమైన, శాస్త్రీయమైన లిపి మన భాషకు ఉందని గుర్తుచేసారు.అనంతరం వ్యాసరచన, వక్తృత్వం, గేయాలాపన పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ ప్రశంసాపత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నాగేంద్ర, హరిప్రసాద్, గోపినాయక్, జయచంద్ర,భానుప్రకాష్,రాజేష్, కోటీశ్వరరావు, భాషాభిమానులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

సదుం, ఆగస్టు 29 ప్రభాతవార్త : సదుంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు వెంకట రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి నటరాజ్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు యుగంధర్ పాల్గొని తెలుగు భాష యొక్క ప్రాముఖ్యతని వివరించారు. అనంతరం పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయురాలు చెంచులక్ష్మిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు మిట్టపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

సదుం, ఆగస్టు 29 ప్రభాతవార్త: మండల పరిధిలోని పాలమంద పంచాయతీ మిట్టపల్లిలో 30వ తేదీ శనివారం సాయంత్రం నాలుగు గంటలకు పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ తెలిపారు. ప్రతి ఒక్కరు అధికారులు, అనదికారులు, ప్రజలు పాల్గొనాలని ఆమె కోరారు.

నేడు సిఎం చంద్రబాబు పర్యటన వివరాలిలా !!

కుప్పం, ఆగస్టు 29 ప్రభాతవార్త : సిఎం చంద్రబాబునాయుడు శనివారం కుప్పం మున్సిపల్ పరిధి పరమసముద్రంలో పర్యటించనున్నారు. సిఎం పర్యటన వివరాలిలా.. ఉదయం 10గంటలకు శివపురంలోని స్వగృహం నుంచి ఆర్టీసీ బస్సులో పరమసముద్రం బయలుదేరుతారు. 10.30-11.15గంటల వరకు సిఎం చంద్రబాబు దంపతులు గంగాహారతి కార్యక్రమంలో పాల్గొంటారు. 11.20-11.50గంటల దాకా పలువురు పారి శ్రామికవేత్తలతో మౌఖిక ఒప్పందాలు కుదుర్చుకుంటారు. 11.50-1.20గంటల దాకాపరమసముద్రం వద్ద బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 2-3.45గంటల దాకా పారిశ్రామిక వేత్తలు, ఇతర ప్రముఖులతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 3.55గంటలకు పరమసముద్రంహెలిప్యాడ్‌నుంచిహెలికాప్టర్‌లోబెంగళూరుకుబయలుదేరిఅక్కడనుంచిహైదరాబాద్‌చేరుకుంటారు.

తెలుగుభాషను బ్రతికించుకుందాం

– బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ బిసి నాగరాజ్

కుప్పం, ఆగస్టు 29 ప్రభాతవార్త : సమాజంలో తెలుగుభాషను బ్రతికించుకు నేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాల్సిన అవసరం ఉ ందని బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ బిసి నాగరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌లో తెలుగుభాష దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గిడుగు వెంకటరామూర్తి చిత్రపటానికి పూజలు చేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుభాషకు సరికొత్త వెలుగులు నింపిన మహనీయుడు గిడుగు పంతులని పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్ భాస్కరన్, ఆర్‌అండ్‌డి డైరెక్టర్ కోదండరామయ్య, ఎన్‌ఎస్‌ఎస్ పిఓ మాధవన్, కోఆర్డినేటర్ గంగాధర్, పిఆరో ప్రవీణ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

కృష్ణాజలాలతో సిఎం చంద్రబాబు అద్భుత చిత్రం

కుప్పం, ఆగస్టు 29 ప్రభాతవార్త : సిఎం చంద్రబాబునాయుడు కుప్పంకు కృష్ణాజలాలు తెచ్చిన సందర్భంగా కుప్పంకు చెందిన ప్రముఖచిత్రకారుడు పురుషోత్తం అద్భుత చిత్రాన్ని రూపొందించారు. కృష్ణ జలాలతో సిఎం చంద్రబాబు నాయుడు చిత్రాన్ని అద్భు తంగా చిత్రీకరించారు.ఈ చిత్రం ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

40మంది యువకులు రక్తదానం

శాంతిపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త: స్థానిక శివాలయం వీధి, కెజిఎఫ్ రోడ్డు యువత అధ్వర్యంలో శుక్రవారం శాంతిపురంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు నలభైమంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈసందర్భంగా రక్తదానం చేసిన యువకులను వి.కోట వైద్యాధికారి మురళి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు విశ్వనాథనాయుడు, నేతలు ఈడిగ రమేష్, నాగరాజు, గోపాల్, చిట్టిబాబునాయుడు, సిబ్బంది సుబ్రమణ్యం, కోకిల పాల్గొన్నారు.

అబద్దాల పునాదులతో వైకాపా రాజకీయం

చిత్తూరుహెల్త్, ఆగస్టు 29 ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రతి పక్ష వైకాపా అబద్దాల పునాదులతో రాజకీయాలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి ఇబ్బందులు కల్గిస్తోందని రాష్ట్ర తెలు గుదేశం అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్రకుమార్ ధ్వజమెత్తారు. జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్రకుమార్ నిర్వహించిన విలేకరుల సమావేశంలోమాట్లాడుతూమాజీసిఎం వైఎస్ జగన్మోహ న్‌రెడ్డితో పాటు మరికొంత మంది వైకాపా నాయకులు ప్రభుత్వ పథకాలపై విషయం చిమ్ముతూ తప్పుడు ప్రచారాలు చేస్తూ రాజకీయం చేస్తున్నారనిఆరోపించారు. పెన్షన్లను ప్రస్తుత ప్రభుత్వంరద్దు చేసిందనిపెన్షన్‌లబ్దిదారులను భయపెడుతున్నారన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR MEDCHAL-MALKAJGIRI DIST
AT: MEDCHAL.
ABR.CF NO: 808 OF 2024

Between :
M/s. KAPIL CHITS (HYD) PVT. LTD.
KKPT03P-6, KPHB BRANCH.
...DISPUTANT
AND
Mr. PALLAPU KUMAR & Others
....OPPONENTS

To,
1. **MR. PALLAPU KUMAR,** S/o. P. MUNASWAMY RAO, aged about. 35 years, OCC: POLICE CONSTABLE PC.992, ID NO.1152393, GOVT OF ANDHRA PRADESH, POLICE DEPARTMENT, SRI KALAHASTHI URBAN P.S, THIRUPATHI URBAN DISTRICT, R/O. HNO.10, S.N KADRIGA, F.M PURAMM, KARVETI NAGARAM, CHITTOOR, ANDHRA PRADESH.
2. **MR. TADUKU RAJASEKHAR,** S/O. T. ANANDAIAH, aged about. 36 years, OCC: POLICE CONSTABLE, PC NO.1635, ID NO.1156804, GVOT. OF ANDHRA PRADESH, POLICE DEPARTMENT, VADAMALPET P.S, R/O. HNO.5-50, TR KONDRIGA, TADUKU, PUTTUR, CHITTOOR, ANDHRAPRADESH.
3. **Mr. EYUMALAI CHELLAMUTHU,** S/o. E.EYUMALI, aged about 35 years, OCC: POLICE CONSTABLE-2162, EMP CODE:1161451, GVOT. OF ANDHRA PRADESH, POLICE DEPARTMENT, CCS THIRUPATHI P.S, R/O. HNO.--, EGUVA KRISHNA SAMUDRAM, PUTTURU, VEPAGUNLA, CHITTOOR, ANDHRAPRADESH.
4. **Mr. GANGULA RAMBABU,** S/O. G. MURAGAIAH, aged about. 37 YEARS. OCC: POLICE CONSTABLE-1693, EMP CODE.1156904, GVOT.OF ANDHRA PRADESH, POLICE DEPARTMENT, GAJULAMANDYAM P.S, R/O. HNO. 6-42, EGUVAGULUR, PUTTURU, CHITTOOR, ANDHRA PRADESH.
5. **Mr. BURRA CHAITHANYAKANTH,** S/O. B.KRISHNAMURTHY, aged about. 41 years OCC: POLICECONSTABLE-3649, EMP CODE-1152081, GVOT. OF ANDHRA PRADESH, POLICE DEPARTMENT, CHANDRAGIRI P.S, R/O. HNO. 4-26, EAST STREET, VARADAIAHPALEM, CHITTOOR, ANDHRAPRADESH.
6. **MRS. VEMULA ANITHA,** D/O. V.KRISHNA, aged about: 33 years, OCC: HOUSE WIFE, R/O. HNO. 488//2, BAPUJII NAGAR, RAILWAY QUARTERS, KAZIPET, HANAMKONDA, KADIPIKONDA, WARANGAL, TELANGANA.

Whereas the above named disputant has instituted a suit against you for recovery of money of **Rs. 3,64,011/-** You are hereby summoned to appear in the above arbitration in person or by an advocate duly instructed On **07-10-2025 the at 01.00 P.M** filing which the matter will be decided exparte in accordance with law.

//BY ORDER OF THE APPELLATE AUTHORITY//
J. SRINIVAS REDDY
Advocate
Hyderabad.

వేదిక్ వర్సిటిలో క్రీడా దినోత్సవ వేడుకలు

తిరుపతి విద్య,ఆగస్టు 29 ప్రభాతవార్త: మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని జరుగుతున్న జాతీయ క్రీడా దినోత్సవాలు శ్రీ వేంకటేశ్వర వేద వర్సిటీలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ కులపతులు ఆచార్య రాణి సదాశివమూర్తి, అధ్యక్షులుగా ముఖ్య అతిథులుగా క్రీడా భారతి జిల్లా అధ్యక్షులు వేంకటేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక శారీరక ఆరోగ్యానికి క్రీడలు చాలా అత్యవసరమైన వేద విశ్వవిద్యాలయానికి క్రీడా శిక్షణ నిమిత్తం సెలవు దినాలలో మేము మా తరపున శిక్షకుల్ని పంపుతామని వారు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, చెస్, క్యారమ్స్ మొదలైన క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శైక్షిక సంకాయ ప్రముఖులు బ్రహ్మశ్రీ గోళి, సుబ్రహ్మణ్యం శర్మ, వసతి గృహ సంక్షేమ అధికారి ఉమేష్, షడంగీ అధ్యాపకులు పాల్గొన్నారు.

మోహన్‌కు ఆగమశాస్త్రంలో డాక్టరేట్

తిరుపతి విద్య, ఆగస్టు 29 ప్రభాతవార్త: జాతీయ సంస్కృత వర్సిటీలో కె మోహన్‌కు డాక్టరేట్ ప్రకటించింది. ఆగమ విభాగంలో ప్రొఫెసర్ దర్శన డీన్ వేదాంతం శ్రీ విష్ణుభట్టాచార్యులు మార్గదర్శకత్వంలో భృగుప్రోక్తస్య యజ్ఞాధికారస్య వైఖానసగ్రంధాన్తరై సహ తులనాత్మకమధ్యయనం అను అంశం పై పరిశోధన ప్రబంధాన్ని సమర్పించినందులకుగాను విశ్వవిద్యాలయం వీరికి డాక్టరేట్ ప్రకటించింది. మోహన్ కంచి కామకోటి పీఠాధిపతుల పర్యవేక్షణలో ఆవడియందు గల వైఖానస ఆగమ పాఠశాలలో అధ్యాపకుడిగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా వీరిని పలువురు అభినందించారు.

తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరించాలి

తిరుపతి విద్య,ఆగస్టు 29 ప్రభాతవార్త: తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరించాలని, తెలుగు భాషకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా ఎస్ ఎల్‌టిపిఏ రాష్ట్రశాఖ పిలుపుమేరకు రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ(ఎస్ఎల్‌టిపిఎ) నాయకులు తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని తెలుగు తల్లి విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు దొడ్డ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రములోని పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరించాలన్నారు. సమస్యలు పరిష్కరించేంతవరకు ఎస్ఎల్‌టిపిఏ ఆధ్వర్యంలో తమ శాంతియుత నిరసన తెలియజేస్తూనే ఉంటామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ఎల్‌టిపిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటయ్య, రాష్ట్ర కార్యదర్శి పట్టాభిరామయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి సిబ్బాల కిరణ్ కుమార్ జిల్లా గౌరవ సలహాదారులు సి. ఈశ్వరయ్య,నేతలు వాసు దేవయ్య,గురు స్వామి, రాఘవేంద్ర, భాసోపాధ్యాయులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయ అభివృద్ధిపై దృష్టి పెట్టండి

తిరుచానూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త: తిరుమల శ్రీవారి ఆలయంపై ఉన్న మమకారం తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంపై కూడా చూపాలని తితిదే ధర్మకర్తల మండలికి ఉన్నతాధికారులకు శ్రీవారి అమ్మవారి భక్తుడు నవీన్ కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులతో పాటు తిరుచానూరు పద్మావతి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించకపోవడం శోచనీయం అని అన్నారు. అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాలలో కనీస మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భక్తులు విచ్చేసే అన్ని మార్గాలను దృష్టిలో పెట్టుకుని చర్యలు చేపట్టాలని టీటీడీ ధర్మకర్తల మండలి చైర్మన్ మరియు సభ్యులకు, టీటీడీ ఈవో అడిషనల్ ఈవో జేఈఒలకు స్థానికుడిగా శ్రీవారి, అమ్మవారి భక్తునిగా నవీన్ విజ్ఞప్తి చేశారు.

బెయిల్ రావాలని అరుణాచలం బస్సు యాత్ర

రామచంద్రాపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త : చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి త్వరగా బెయిల్ మంజూరు కావాలని నడవలూరు నుంచి అరుణాచలంకు బస్సు యాత్రను శుక్రవారం గ్రామస్తులను దగ్గరుండి సర్పంచ్ గణపతిరెడ్డి తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా అరుణాచలంలో చెవిరెడ్డి ఫోటో పట్టుకుని గ్రామస్తులు గిరి ప్రదక్షిణ చేశారు. కూటమి ప్రభుత్వం కుట్రల నుంచి చెవిరెడ్డిని కాపాడాలని వారు ప్రార్థనలు చేశారు. అరుణాచలేశ్వరా మా అభిమాన నాయకుడు చెవిరెడ్డిని కాపాడు స్వామీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

మేజర్ ధ్యాన్ చంద్ 120వ జయంతి వేడుకలు.

తిరుపతి విద్య,ఆగస్టు 29 ప్రభాతవార్త: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా హాకీ మాంత్రికుడు,కేల్ రత్న పద్మభూషణ్ అవార్డు గ్రహీత మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం తిరుపతిలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తిరుపతి ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ పాల్గొని ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ వరుసగా 1928, 1932, 1936 ఒలింపిక్స్‌లో భారత హాకీ జట్టు మూడు స్వర్ణ పతకాలు సాధించడంలో ధ్యాన్ చంద్ కీలక పాత్ర పోషించారని,ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి జె. సాయికుమార్,ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌విఆర్ట్స్ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం

తిరుపతి విద్య,ఆగస్టు 29 ప్రభాతవార్త: ఎస్‌విఆర్ట్స్ కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్చంద్ పుట్టిన రోజు ను నేషనల్ స్పోర్ట్స్ డేగా నిర్వహించుకుంటున్నారు.ఈ సందర్భంగా ఎస్వి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ 1905 ఆగస్టు 29న ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్‌లో (ప్రయాగ్‌రాజ్) ధ్యాన్‌సింగ్‌గా జన్మించిన ఆయన స్వాతంత్ర్యానికి పూర్వం కాలంలో ఉన్నత స్థాయికి ఎదిగారు అని తెలిపారు. డాక్టర్ ముస్తాక్ అహ్మద్, ఫిజికల్ డైరెక్టర్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్చంద్ సారథ్యంలో భారత హాకీ జట్టు ఒలంపిక్స్‌లో పాల్గొని 1928, 1932,1936 సంవత్సరంలో భారత్ స్వర్ణ పతకాన్ని గెలుచుకుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్,హెచ్ ఓ డి ఆఫ్ కామర్స్ వై మల్లికార్జున్ రావు, భీమన్న,అధ్యాపకులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

బాలికల జూనియర్ కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు

తొట్టంబేడు,ఆగస్టు 29 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి న్యాయవిజ్ఞాన సదస్సు వేదికను శుక్రవారం తొట్టంబేడు మండలం జూనియర్ మహిళ కళాశాలలో ఏర్పాటు చేసారు.ఈ సదస్సుకు సివిల్ జడ్జి బేబిరాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఆమె విద్యార్థినులకు చైతన్య వంతుల్ని చేస్తూ దళిత,గిరిజన వేధింపులకు సంబంధించిన కేసుల వివరాలను విద్యార్థులకు వివరించారు.అలాగే బాల్య వివాహాలు, మహిళలపై జరుగుతున్న వరకట్న వేధింపులు, ఆస్తి హక్కు గురించి వివరించారు. శ్రీకాళహస్తిలో ఏదైనా సంఘటన జరిగితే న్యాయ స్థానం అందుబాటులో ఉంటుందని దానిని ఉపయోగించుకోవాలని బేబిరాణి వివరించారు.ఈ కార్యక్రమాల్లో న్యాయవాదులు గుమ్మళ రాజేశ్వరరావు,ప్రజ్ఞశ్రీ, శ్రీరామ్,కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీహరిరెడ్డి,ఉపాధ్యాయులు ఉదయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దేశం కార్యకర్తల హఠాన్మరణం

తొట్టంబేడు,ఆగస్టు 29 ప్రభాతవార్త: మండలంలోని బోనుపల్లిలో సీనియర్ దేశంకార్యకర్తల కొప్పల రమేష్(34) శుక్రవారం హఠాన్మరణం చెందారు.ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రమేష్ మృతి చెందారు. పార్టీకి మద్దతుగా ఉన్న కుటుంబాన్ని ఆదుకుంటామని మునిరాజానాయుడు అన్నారు. ఈ సందర్భంగా నిరుపేద రమేష్ కుటుంబానికి పార్టీ నాయకుల ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం అందించారు.

అగ్ని ప్రమాదంలో పూరి గుడిసె దగ్ధం



తొట్టంబేడు,ఆగస్టు 29 ప్రభాతవార్త: మండలంలో తంగేళ్ళ పాళెం పంచాయతీలో శుక్రవారం జరిగిన అగ్నిప్రమాదంలో పూరిల్లుదగ్ధం అయ్యింది. గ్రామస్తులు, బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.తంగేళ్ళ పాళెం దళిత వాడకు చెందిన ఎల్. వెంకటేష్ పోలమ్మలకు చెందిన ఇల్లు అగ్నికి ఆహుతైంది. వీరు కూలి పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. మధ్యాహ్నం వస్తుండటంతో స్థానికులు గుర్తించి సమాచారం అందించారు. వెంటనే అగ్నిమాపక కార్యాలయానికి సమాచారం అందించటంతో వారు వచ్చి మంటలను ఆర్పారు.

ప్రతి ఒక్కరిలో పాజిటివ్‌తో వ్యవహరించండి : హాఫీజే

శ్రీకాళహస్తి,ఆగస్టు 29 ప్రభాతవార్త: సమాజంలో నేడు మంచిని ఆస్వాదించటం మానేసి తప్పులను వెతకటం,చెడును ప్రచారం చేయటమే లక్ష్యంగా మారిందని హాఫీజే ఖుర్‌ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియా మస్జిద్‌లో ప్రత్యేక ప్రార్థనల తరువాత ఆయన మాట్లాడుతూ నేడు పాజిటివ్ గా ఆలోచించే వారు కరువయ్యారన్నారు. ఇది సమాజానికి ఎంతో చేటు అన్నారు. మన ప్రవక్త సొల్లె అలా సొల్లం నిత్యం ఇలాంటి విధానాలతో కాపాడమని అల్లాహ్‌ను ప్రార్థించే వారన్నారు. మనం నేడు 'యుగాంతంలో' ఉన్నాము. కాబట్టి మోసాలు, వేరొకరిలో చెడును వెతకటం పరిపాటిగా మారిందన్నారు. నాడు ప్రవక్త ఎప్పుడూ ఇంటికి వచ్చినపుడు చిరునవ్వుతో ఇంటిలో అడుగు పెట్టె వారని వివరిస్తూ నేడు మనం బయటు నవ్వులతో గడుపుతూ ఇంటిగుమ్మంలో అడుగుపెడుతూనే ప్రపంచంలోని కష్టాలన్నీ మన మీదే ఉన్నట్లు వ్యవహారిస్తామని వివరిస్తూ ఈ విధానాలు మారాలన్నారు.

బలిజ సంఘం నేతలు ధర్నా

కేవీబీ పురం, ఆగస్టు 29 ప్రభాతవార్త: గిరి బలిజ జీవోను రద్దు చేయాలని బలిజ సంఘం నేతలు శుక్రవారం కేవీబీపురం తహశీల్దార్ వినతిపత్రం అందజేసి ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం దొమ్మర కులస్తులను గిరి బలిజలో చేర్చడం, వారికి అనుకూలంగా జీవో ఇవ్వడం సరికాదని వారు ఆరోపించారు. కార్యక్రమంలో ఆర్‌ఏఎఫ్ రాష్ట్రప్రధాన కార్యదర్శి గవర్ల కృష్ణయ్య, జాతీయ కార్యదర్శి గోపి రాయల్, యువజన అధ్యక్షులు శ్రీరామ్, గోవిరాయల్, కేవీబీ పురం మండల అధ్యక్షులు పర్వతాల బాలసుబ్రహ్మణ్యం, మండల బలిజ సోదరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఘనంగా గిడుగు జయంతి వేడుకలు

తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 29 ప్రభాతవార్త : తెలుగు భాష ఔన్నత్యానికి గిడుగు వెంకట రామమూర్తి విశేష కృషి చేశారని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నందు పర్యాటక శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా గిడుగు వెంకట రామమూర్తి జయంతి పురస్కరించుకుని డీఆర్వో నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శివ శంకర్ నాయక్, రోజ్‌మాండ్‌లతో కలిసి వారి చిత్రపటానికి పూల మాలలు వేసి శుభం బన్సల్ నివాళులర్పించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ తెలుగు భాషకు సేవ చేస్తున్న పండితులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

తిరుపతి హెల్త్, ఆగస్టు 29 ప్రభాతవార్త : రుయా, మెడికల్ కాలేజ్, మెటర్నిటీ ఆస్పత్రులలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల ఏ1 కాంట్రాక్ట్ పూర్తి అయినందున, పెండింగ్‌లో ఉన్న కార్మికుల వద్ద నుంచి కట్ చేసిన ప్రావిడెంట్ ఫండ్ డబ్బులు, యాజమాన్యం చెల్లించవలసిన డబ్బులు పీఎఫ్ ఖాతాలలో జమ చేయకుండా పెండింగ్‌లో ఉన్నాయి. కనుక రుయా, మెడికల్ కాలేజ్ మెటర్నిటీ ఆస్పత్రి యాజమాన్యం కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు కాంట్రాక్టర్ డిపాజిట్ రిలీజ్ చేయకుండా పెండింగ్‌లో పెట్టాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధా కృష్ణ, మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి మహేంద్ర పారిశుద్ధ్య కార్మికులతో కలిసి శుక్రవారం రుయా, మెటర్నిటీ ఆస్పత్రుల సూపరింటెండెంట్‌లకు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్‌కి వినతి పత్రాన్ని కార్మికులతో కలిసి అందజేశారు.

స్త్రీ శక్తి విజయోత్సవ సభకు సర్వం సిద్ధం..!

చంద్రగిరి, ఆగస్టు 29 ప్రభాతవార్త: స్త్రీ శక్తి విజయోత్సవ సభకు సర్వ సిద్ధం అయినట్లు ఎంఎల్ఏ పులివర్తి నాని తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డులో శనివారం పార్టీ నాయకులతో కలసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విజయోత్సవ సభకు వస్తున్న మహిళలకు అవసరమైన ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఆ మేరకు అవసరమైన టీమ్‌లను, పార్టీ వాలంటీర్లను ఏర్పాటు చేసి మహిళల సేవలకు వినియోగించుకోవాలన్నారు. భోజన సమయంలో ఎటువంటి తొక్కిసలాటలకు అవకాశం లేకుండా క్రమపద్ధతిని పాటించి, అందరికీ ఆహారం అందే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువజన నాయకుడు పులివర్తి వినీల్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌస్‌బాషా, సింగిల్‌విండో చైర్మన్ రాజులగారి వినోద్‌కుమార్‌రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు ఏజె పల్లి బాల, తిరుపతి రూరల్ మండల అధ్యక్షుడు పెరుమాళ్ పల్లి ఈశ్వర్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటముని, ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్, పట్టణ అధ్యక్షుడు సక్కూర్ ధనంజయ రెడ్డి, నాయకులు వీరంగారి రమేష్ రెడ్డి, శానంబట్ల సురేష్ రెడ్డి, శుభగిరి నాయుడు, శ్రీధర్ నాయుడు, కన్నయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మళ్ళీ ఏనుగుల భీభత్సం... అరటి చెట్లు ధ్వంసం

చంద్రగిరి, ఆగస్టు 29 ప్రభాతవార్త: చంద్రగిరి మండలంలో మళ్ళీ ఏనుగులు భీభత్సం సృష్టించడంతో రైతులు తీవ్ర భయాంధోళనకు గురయ్యారు. చిన్నరామా పురం పంచాయతీలో గురువారం రాత్రి బొమ్మల భారతి, బొమ్మల మునిరత్నంలతో పాటు మరి కొందరికి చెందిన అరటి చెట్లు, కొబ్బరి చెట్లు, గడ్డివాములను, వరి పంట పొలాలను, పొలాలలకు వేసుకున్న కంచెలను ఏనుగులు ధ్వంసం చేసినట్లు రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. ఏనుగుల భీభత్సం పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరిలేదంటూ రైతులు ఆవేదన చెందారు.ఏనుగుల వలన రైతులు పడుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

వైద్య సిబ్బంది అప్రమత్తంగా వుండాలి: ఎంపిపి

రామచంద్రాపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త: వర్షాలు కురుస్తున్నందున వాతావరణంలో మార్పులను గమనించుకుని వైద్య సిబ్బంది అప్రమత్తంగా వుండాలని ఎంపిపి ఏవి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ వైద్యులు, వైద్య సిబ్బంది గ్రామాలలో పర్యటించి వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాలలో మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఏఈ పవన్‌కుమార్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ఢిల్లీరాణి భానుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి లావణ్య చంద్రబాబు, ఎంపిడిఓ చంద్రశేఖర్ రెడ్డి, తహశీల్దార్ మధుసూదన్ రావు, వైద్యాధికారి తేజ, ఎంపిటిసిలు మంజుల సిద్దారెడ్డి, జ్ఞానమ్మ, కృష్ణవేణమ్మ, మునీంద్రయాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాతృభాషా దినోత్సవం

వడమాలపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త: మాతృభాషా దినోత్సవంను వడమాల పేట మండలంలోని ఎస్‌వీ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 9వ తరగతి బాల బాలికలకు అష్టదిగ్గజ కవుల వేషధారణతో ప్రదర్శించిన భువన విజయం అందరిని ఆకట్టుకుంది. అదే సమయంలో 8వ తరగతి బాల బాలికలు అష్టావధానాన్ని చేసి అందరిని మెప్పించారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు నరేష్, ఉపాధ్యాయులు రంగయ్య, ఓంకార్, నరసింహరెడ్డి, సుదర్శన్, దామోధర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన గణపతి పుష్కర కుంభాభిషేకం

పుత్తూరు రూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త: పుత్తూరు మున్సిపల్ పరిధిలోని పిళ్లారిపట్టు గ్రామంలో వెలసిన శ్రీ విజయ గణపతి ఆలయ పుష్కర కుంభాభిషేకం శుక్రవారంతో ముగిసింది. ఈ మహా పుష్కర కృపాభిషేకం మూడు రోజుల పాటు ప్రత్యేక హోమాలు ప్రత్యేక పూజలు ప్రత్యేక అలంకరణలు చేశారు. ఈ సందర్భంగా నగరి ఎమ్మెల్యే భానుప్రకాష్ పుష్కర మహా కుంభాభిషేకానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరంఎమ్మెల్యేకుతీర్థప్రసాదాలుఅందించారు.ఎమ్మెల్యేతోపాటు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వినాయక స్వామిని దర్శించుకున్న గాలి జగదీష్

పుత్తూరు రూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణంలోని మంచినీళ్ళగుంట వద్ద ఏర్పాటు చేసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి మండపంలో గాలి జగదీష్ హాజరై స్వామివారికి విశేష పూజలు చేశారు. మంచినీళ్ళగుంట యూత్ నాయకులు పూలమాలలు వేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు.

భాష్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు.

తిరుపతి విద్య,ఆగస్టు 29 ప్రభాతవార్త: స్థానిక ధనలక్ష్మి నగర్ లోని భాష్యం ఉన్నత పాఠశాలలో గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకొని భాష్యం రామకృష్ణ మార్గ నిర్దేశికత్వంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా విద్యార్థిని,విద్యార్థులు వక్తృత్వ,పద్యాలు, జాతీయాలు, ఏకపాత్రాభినయం మొదలైన కార్యక్రమాలలో పాల్గొన్నారు.జోనల్ విద్యాధికారి లక్ష్మణరావు పాల్గొని తెలుగు అనే మాస పత్రికను స్థాపించి మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్ర, సాంకేతిక రంగాలలో పురోగతి సాధించాలంటే వాడుక భాషలో పాఠ్య గ్రంధాలుండాలని వ్యావహారిక భాషా వాదాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుశ్రీనివాసులు,ఆంజనేయులు,ఉపాధ్యాయులు బృందం విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైతులకు శిక్షణ

తొట్టంబేడు,ఆగస్టు 29 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రైతులకు శుక్రవారం వ్యవసాయశాఖ వారిచే శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. రైతు వనరుల శిక్షణా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు రాస్ వ్యవసా యాధికారి శ్రీరామ్‌కుమార్ ముఖ్యఅతిథగా మాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఉత్పత్తి సహాయకేంద్రాల ద్వారా ఏర్పాటు చేసుకోవటం ద్వారా సాగులో ఖర్చులు తగ్గించుకోవటమే కాకుండా అధిక దిగుబడులుసాధించుకోవచ్చునన్నారు. పర్యావరణానికి మంచి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో వేణుగోపాల్,ఎడి రమేష్‌రెడ్డి,ఎఇఒ రవి ప్రసాద్‌తు పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

ధనలక్ష్మీనగర్‌లో విజయ వినాయక ఉత్సవ వేడుకలు

తిరుపతిరూరల్,ఆగస్టు28 ప్రభాతవార్త: తిరుపతి రూరల్ మండలం గాంధీపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ధనలక్ష్మీనగర్‌లో శ్రీవిజయ వినాయక ఉత్సవాలు టిడిపి అధ్యక్షుడు ధనరాయల్ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సివిల్ సప్లయ్ మాజీ చైర్మెన్ సైకం జయ చంద్రారెడ్డి హాజరైనట్లు ధన రాయల్ తెలిపారు. పురంధర్‌నాయుడు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రాల సిబ్బందికి శిక్షణా కార్యక్రమం

తిరుపతిరూరల్,ఆగస్టు29 ప్రభాతవార్త: రైతు సేవా కేంద్రాల సిబ్బందికి వ్యవసాయ సహాయ సంచాలకులచే పిఎం, ఆర్‌కెవివై స్కీమ్ కింద ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈశిక్షణా కార్యక్రమంలో జిల్లా వ్యవసాధికారి ఎస్.ప్రసాద్‌రావు మాట్లాడుతూ రబీ సీజన్‌లో వరి పంటలో మేలైన యాజమాన్య పద్దతులు రైతులందరూ పాటించి, అధిక దిగుబడి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాస్, బిందు, మహేష్, సురేష్, ఏఓ ఏవి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

తిరుచ్చివాహనంపై పద్మావతీ సాక్షాత్కారం

నారాయణవనం, ఆగస్టు 29 ప్రభాతవార్త : నారాయణ వనంలోని కల్యాణ వెంకటేశ్వరుని ఆలయంలో శుక్రవారంతో భక్తుల సందడి అధికమైంది. అంతకు ముందు అమ్మవారిని,స్వామివారిని సుప్రభాత సేవలతో, సుగంధద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సుమనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని టెంకాయ హారతులు, నైవేద్యం సమర్పించుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనినెయ్యిదీపాలను వెలిగించారు. టిటిడి అధికారులు భక్తులకు అమ్మవారి ప్రసాదాలను అందించారు.

డాక్టర్ సవ్రంతి ఐతరాజుకు...గిడుగు జాతీయపురస్కారం

తిరుపతి,ఆగస్టు 29ప్రభాతవార్త: తిరుపతికి చెందిన సైకాలజిస్ట్,సాహితీవేత్త డాక్టర్ స్రవంతి ఐతరాజు గిడుగు జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే సమావేశంలో గిడుగు రామ్మూర్తి పంతులు జాతీయ ఫౌండేషన్ నుండి ఈ పురస్కారం అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభిమానులు, స్నేహితులు, సాహితీవేత్తలు, అభినందనలు తెలిపారు.

భగవంతుని ఆశీస్సులుండాలి

తిరుమల,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి: జిల్లాప్రజలందరిపై భగవంతుని ఆశీస్సులుండాలని, అంతా శుభాలు కలగాలని సత్యవేడు ఎంఎల్ఏ కోనేటి ఆదిమూలం తెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

శేషాచలం మరింత పచ్చదనం



ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:పర్యావరణాన్నిపరిరక్షించుకు నేందుకు ...పెరిగిపోతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు శేషాచలం కొండల్లోమరింత పచ్చదనం పెంపొందించేందుకు టిటిడి దృష్టి సారించింది. శేషాచలం కొండల్లో తిరుమల,తిరుపతిప్రాంతంలో విస్తరించిన అటవీప్రాంతం పూర్తిగా రకరకాల ఔషదమొక్కలు, పండ్లు,వివిధ మొక్కలను టిటిడి సంరక్షిస్తోంది. ఇంకా ఈ పచ్చదనం మరింతగా పెంపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు తిరుమలకొండలు మరింత పచ్చగా కనిపించేలా అవసరమైన వివిధ రకాల మొక్కలు నాటుతున్నారు. టిటిడి,ప్రభుత్వ అటవీశాఖలు సంయుక్తంగా తిరుమల,తిరుపతిలో విస్తరించిన అటవీప్రాంతాన్ని పచ్చగా ఉంచేందుకు బాధ్యతలు చేపట్టాయి. తిరుమల అడవులను పచ్చదనం పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నారు. దశలవారీగా పచ్చదనం పెంపొందించడానికి 2025-26 వార్షిక సంవత్సరానికి 1.74కోట్లు రూపాయలు నిధులు విడుదలయ్యాయి. ఇంకా రానున్న మూడేళ్ళలో 2026-27 సంవత్సరానికి 1.13కోట్లు, 2027-28 సంవత్సరానికి మరో 1.13కోట్ల రూపాయలు ఇలా మొత్తం 4కోట్ల రూపాయలు అటవీశాఖకు నిధులు విడుదలవుతాయి.

వినాయకుని లడూ వేలం రూ.1.72లక్షలు

తిరుమల,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలక్షేత్రంలోని బాలాజీనగర్‌లో వినాయకుని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించిన స్థానికులు శుక్రవారం సాయంత్రం స్వామివారి లడ్డూను వేలంపాటద్వారా అందుకున్నారు. బాలాజీనగర్‌కు చెందిన కె.మోహన్ 1.72,001 రూపాయలుకు లడ్డూను దక్కించుకున్నారు. విఘ్నాలకు అధిపతి అయిన వినాయకస్వామివారి ఆశీస్సులందరిపై మెండుగా ఉండాలని మోహన్ కోరారు.

తిరుపతిలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

రవాణా ఆగస్టు 29 ప్రభాతవార్త : తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి ఒక గొడుగు లాంటి వ్యక్తి అని బిజెపి నాయకులు తెలుగు భాషాభిమాని గుండాల గోపీనాథ్‌రెడ్డి అన్నారు. తెలుగు భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతిలో ప్రధాన తపాలా కార్యాలయం వద్ద బిజెపి నాయకులు తెలుగు భాషాభిమానులు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు గుండా ల గోపీనాథ్ రెడ్డి కట్టమంచి చంద్రబాబు యాదవ్ సుబ్రహ్మణ్యం యాదవ్ జయంత్ కుమార్ తిమ్మిశెట్టి చంద్రశేఖర రాయల్ విగ్రహాల కళ్యాణి అన్నా రెడ్డి రాజశేఖర్ రెడ్డి తొండమునాటి సుబ్రహ్మణ్యం రెడ్డి తెలుగు భాషాభిమానులు కొట్టే సుబ్రమణ్యం రెడ్డి రిటైర్డ్ టీచర్ విజయభాస్కర్ రెడ్డి కొండే చెంగారెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

రవాణా ఆగస్టు 29 ప్రభాతవార్త: తిరుపతి నగరంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా స్థానిక ఎస్‌టివి నగర్ రఘునాధరెడ్డి కాలనీలో ఏర్పాటుచేసిన గణపతి మండపంలో చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉభయ దారులు విద్వాన్ కస్ప పద్మనాభం స్వరాజ్యం దంపతులు రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి వ్యవస్థాపక కార్యదర్శి కేఎన్‌రాజాతొండమనాటిసుబ్రహ్మణ్యంరెడ్డిపురోహితుడు సురేష్ స్వామి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేసిన బొజ్జల బృందమ్మ



రేణిగుంట ఆగస్టు 29 ప్రభాతవార్త: మా మంచి ప్రభుత్వం... చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి మాతృమూర్తి బృందమ్మ అన్నారు. రేణిగుంట మండలంలో ఆరోగ్యం అవసరాలు తీర్చడం కోసం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చొరవతో ఆరు మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన చెక్కులను ఎమ్మెల్యే మాతృమూర్తి బొజ్జల బృందమ్మ శుక్రవారం పంపిణీ చేశారు. రేణిగుంట మండలంలో అన్నాసంపల్లికి చెందిన ఎం లలిత, పాంచాలి నగర్ చెందిన రజని, అత్తూరు గ్రామానికి చెందిన అరుగు దిలీప్, ఎల్లమండ్యం పంచాయితీ పిల్ల పాలెం గ్రామానికి చెందిన గంగిరెడ్డి, ఎల్లమండ్యం గ్రామానికి చెందిన ధనుష్, మల్లవరం గ్రామానికి చెందిన కడివేటి లోకేష్‌లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు అయ్యాయి. బృందమ్మ స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి చెక్కులు అందజేశారు. బృందమ్మతో పాటు పంపిణీ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటరీ టిడిపి ఉపాధ్యక్షులు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యంరెడ్డి, రేణిగుంట మండలం టిడిపి అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, రేణిగుంట పట్టణ టిడిపి అధ్యక్షుడు మహబూబ్ బాషా, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాపీ రెడ్డి నాదముని రెడ్డి, ముచ్చెలి భాస్కర్ రెడ్డి, మాధవరెడ్డి, నాగేశ్వరరావు, జగదీష్ , రేణిగుంట మండల టిడిపి మాజీ ఎస్సీ సెల్ కన్వీనర్ నెల్లూరు సుబ్రహ్మణ్యం, రామస్వామి, కన్నన్ రెడ్డి, రేణిగుంట పట్టణ టిడిపి యూత్ అధ్యక్షుడు కిరణ్, వంశి, బాబు, టిడిపి మహిళా నాయకురాలు మేరీ తదితరులు ఉన్నారు.

స్పీడ్ బ్రేకర్‌కు రేడియం రంగులు వేయించిన సర్పంచ్

రేణిగుంట ఆగస్టు 29 ప్రభాతవార్త: రేణిగుంట-తిరుపతి జాతీయ రహదారిపై రేణిగుంట రైల్వే కళ్యాణ మండపం వద్ద ఉన్న స్పీడ్ బ్రేకర్ కు రేణిగుంట పంచాయతీ సర్పంచ్ నాగేశం శుక్రవారం రేడియం రంగులను వేయించారు. తిరుపతి వైపు నుండి రేణిగుంటకు వచ్చే వాహనాలకు జాతీయ రహదారిపై ఉన్న స్పీడ్ బ్రేకర్ కనిపించకపోవడంతో అనేక ప్రమాదాలు జరిగాయి. సంబంధిత అధికారులు ఎవరు పట్టించుకోకపోవడంతో రేణిగుంట సర్పంచ్ నాగేశం రంగంలోకి దిగారు. స్పీడ్ బ్రేకర్ పై రేడియం రంగులు వేయించడంతో పగలు, రాత్రి సమయాల్లో దూరంగా వస్తున్న వాహనదారులకు స్పీడ్ బ్రేకర్ కనిపించడం వల్ల ప్రమాదాలకు ఫుల్ స్టాప్ పడింది.

గిడుగు రామ్మూర్తి అందించిన సేవలు మరువలేం

-ఎన్‌బీకేఆర్ డైరెక్టర్.డా.వి.విజయకుమూర్ రెడి

కోట,ఆగస్టు 29 ప్రభాతవార్త: తెలుగు వ్యవహారిక భాషా ఉద్యమకర్త గిడుగు రామ్మూర్తి అందించిన సేవలు మరవలేమని ఎన్‌బీకేర్ ఐఎస్‌టి డైరెక్టర్, డాక్టర్.వి.విజయకుమార్‌రెడ్డి అన్నారు. ఎన్‌బీకేఆర్ ఐఎస్‌టిలో శుక్రవారం గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా ఆయన చి్ర పటానికి విజయకుమూర్ రెడ్డి పూలమాల వేసి నివాళ్ళిరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు గ్రాంధికం కాకుండా సరళమైన భాషగా మారేలా ఉద్యమించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆమహాను బావుని కారణంగానే ఈ రోజు మనం ఎన్నో పుస్తకాలు,పత్రికలు మనకు అర్ధమయ్యేలా చదవగలుగు తున్నామన్నారు. మేజర్ ధ్యాన్ చంద్ చిత్ర పటానికి డైరెక్టర్ విజయకుమూర్ రెడ్డి పూలమాల వేసి నివాళ్ళిరించారు. అంతక ముందు విద్యార్దులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిజికల్ డైరెక్టర్, మల్లిఖార్జున్‌రెడ్డి, రాము, శోభారాణి, తదితరులు పాల్గొన్నారు. ఎన్‌బీకేఆర్ సైన్సు అండ్ ఆర్ట్సు కళాశాలలో కూడా జాతీయ క్రీడా దినోత్సవంను ప్రిన్సిపల్ చంద్రశేఖర్‌రెడ్డి అధ్వర్యంలో జరిగింది.ఆ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రాజేష్, పి.డి.ఉగ్గు ప్రతాప్,తదితరులు పాల్గొన్నారు.

మాజీమంత్రి కాకానిని కలిసిన వైకాపా నేతలు

వాకాడు, ఆగస్టు 29 ప్రభాతవార్త: రాష్ట్ర మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని గురువారం వాకాడు మండలం బాలిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొడవలూరు దామోదర్ రెడ్డి, కోట మండలంకు చెందిన వైసిపి సీనియర్ నాయకులు యరటపల్లి మధుసూదన్ రెడ్డి, దువ్వూరు రమణారెడ్డిలు మర్యాద పూరకంగా కలిసి ఘనంగా శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులచే...ఓటు దొంగ దిగిపో కార్యక్రమం

గూడూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త: ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు ఓటు దొంగ దిగిపో అనే కార్యక్రమం గూడూరు పట్టణంలో పంటా శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎలక్షన్ కమిషన్ ఒకరాజ్యంగ వ్యవస్థ అటువంటి వ్యవస్థ కేంద్రప్రభుత్వంలో వున్నా బీజేపీ పార్టీ ఎలక్షన్ కమిషన్‌ను తన అధికారం బలంతో సామ, వేద, దండోపాయలను ఉపయోగంచి బీజేపీ తన చేతిలో కీలుబొమ్మగా మర్చివేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పూల చంద్ర శేఖర్, గూడూరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ రామకృష్ణయ్య, గూడూరు నియోజకవర్గం చైర్మన్ బిసి విభాగం నాయకులు గుంటమడుగు సుబ్బురామరాజు, మాజీ రాష్ట్ర బిసి విభాగం నాయకులు చిరంజీవి, మైనారిటీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కరిముల్లా, రాష్ట్ర బిసి నాయకులు రావూరి బ్రహ్మయ్య, చిలుకూరి వేమయ్య, మస్తాన్ బాబు, సుద తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ కార్డులు పంపిణీ

గూడూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త: రెండో పట్టణంలోని గాంధీనగర్ సచివాలయం పరిధిలోని నాయి బ్రాహ్మణ కాలనీ, దండోరా నగర్, గాంధీనగర్ మెయిన్ ఏరియాలలో గూడూరు శాసనసభ్యులు సునీల్ కుమార్ ఆదేశాల మేరకు గాంధీ నగర్‌లో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు చేతులు మీదుగా, సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు ఏసుపాకు పెంచలయ్య గూడూరు డివిజన్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు రావూరు సురేంద్ర, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీపాదం ఉదయ్ కుమార్, అంకిరెడ్డి రమేష్ రెడ్డి, శ్రీ వర్ధన్ రెడ్డి, దాసరి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

బాడ్మింటన్ పోటీలకు నెల్లటూరు విద్యార్థి

గూడూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త: రాష్ట్ర స్థాయి బాల్ బాడ్మింటన్ చాంపియన్ షిప్ పోటీలకు నెల్లటూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో పదోవ తరగతి చదువుతున్న వెంకట కార్తీక్ విద్యార్థి ఎంపికయ్యాడు. ఈ నెల 29 నుండి 31 తేదీ వరకు ప్రకాశం జిల్లాలో చెవురు గ్రామం నందు జరుగుతున్న బాల్ బాడ్మింటన్ పోటీలలో పాల్గొంటాడు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం

చిల్లకూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త: చిల్లకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలిచర్ల వారి పాలెం నందు తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మొదట గిడుగు రామ్మూర్తి పంతులు, మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శ్రీకాకుళం జిల్లా పర్వతాల పేటలో పుట్టినవాడు, గ్రాంథిక పదాలు బందీ అయిన తెలుగు భాషకు వ్యవహారికం అనే వెలుగులు పంచినవాడు, సవర భాషకు సొగసును ఇచ్చి గిరిజన జాతికి అక్షర జ్ఞానం నేర్పిన వాడు, శాసనభాషను చదివి దేవాలయాల చరిత్రను దేశవ్యాప్త చాటిన వాడన్నారు. రామ్మూర్తి పంతులు జన్మదినాన్ని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నా మని తెలుగు భాష ఉపాధ్యాయులు దేశిరెడ్డి ప్రజేంద్ర రెడ్డి, నాగభూషణమ్మ తెలిపారు. పిడి కామేశ్వరి మాట్లాడుతూ భారతదేశానికి హాకీ క్రీడలు ఒలంపిక్స్‌లో నాలుగు బంగారు పతకాలు అందించిన గొప్ప క్రీడాకారుడు, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ పుట్టినరోజును క్రీడా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి అనసూయ, ఎస్ చంద్రశేఖర్, జి మాధవయ్య, లావణ్య శ్రీనివాసులు, రవీంద్ర, సంధ్యారాణి, మధుసూదన్ రావు విద్యుల్లత, సుగుణ, డి వెంకట రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

వైసిపి పట్టణ ఉపాధ్యక్షులుగా కళ్ళు సతీష్

వెంకటగిరి, ఆగస్టు 29 ప్రభాతవార్త: వెంకటగిరి పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా కళ్ళు సతీష్ ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు చేసింది. మరో ఉపాధ్యక్షుడిగా కె.వెంకటసుబ్బయ్య నియమించారు. ప్రధాన కార్యదర్శులుగా మధుసూదన్, యోగేంద్ర,మల్లి రెడ్డి, పలువురు కమిటీ సభ్యులను నియమించారు. నేదురుమల్లె రామ్ కుమార్ రెడ్డి తనపై ఉన్న నమ్మకం పదవి ఇచ్చినందుకు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి

కోట,ఆగస్టు 29 ప్రభాతవార్త: మండలంలోని నెల్లూరుపల్లి కొత్తపాళెం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో శుక్రవారం శ్రీసీతారామ ధార్మిక సేవా సంస్థ అధ్వర్యంలో విద్యార్ధులకు గుడ్డ సంచులను పంపిణీ చేశారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా గుడ్డ సంచులను అంద చేశారు.పర్యావవరణ పరిరక్షణ కొరకు దాతలు ఇటు వంటి సేవ కార్యక్రమాలను చేయాలని ప్రధానో పాధ్యాయులు గిరిధర్ కోరారు. ఈ కార్యక్రమంలో పీవీఎస్ నారాయణరరావు , సంస్థ ప్రతినిధులు అనంతబాబు, కోన సాయిబాబా స్వామి,ఎస్‌కె,కరీముల్లా, ఎస్,షాకత్, తదితరులు పాల్గొన్నారు.

ఆక్వాషాపులో అగ్నిప్రమాదం

కోట,ఆగస్టు 29 ప్రభాతవార్త: కోటలోని శ్రీధర్‌రెడ్డికి చెందిన ఆక్వా షాపులో శుక్రవారం అగ్గి ప్రమాదం చోటు చేసుకుంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన ఈప్రమాదం జరిగిందిని అగ్గి మాపకాధికారి శ్రీనివాసులు తెలిపారు. షాపులో ఉన్న 12 టన్నుల బ్లీచింగ్ కాలిపోయిందిని బాధితుడు శ్రీధర్ రెడ్డి పెర్కొన్నారు. సమాచారం తెలుసుకున్న కోట అగ్గిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆదుపు చేసింది.ఈ మంటల ఇతర దుకాణాలకు వ్యాప్తి చెందుకూడా సిబ్బంది చర్యలు చేపట్టారు.

1న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు రాక

పెళ్లకూరు ఆగస్టు 29 ప్రభాతవార్త: మండలంలోని స్థానికంగా పెళ్ళకూరు గ్రామంలో ఉన్న "చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ "ను సందర్శించి అక్కడ జరుగుతున్నటువంటి సేవా కార్యక్రమాలను మరియునిరుద్యోగ యువతకి ఇస్తున్నటువంటి శిక్షణ కార్యక్రమాలను గురించి తెలుసుకోవడానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సోమవారం నాడు ఉదయం 10 గంటలకు పెళ్లకూరుకు వస్తున్నారని ఈ సందర్భంగా ప్రజలందరూ తో పాటు ఈ ట్రస్ట్ లో శిక్షలు తీసుకున్న యువతీ యువకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ట్రస్టీ అధినేత చాగాణం గౌరీ శంకర్ కోరారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు విచ్చేస్తున్న ఈ కార్యక్రమానికి సుళురుపేట నియోజకవర్గ శాసనసభ్యులు నెలవల విజయశ్రీ తో పాటు స్వర్ణ భారత్ ట్రస్ట్ దీప వెంకట్ విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ లో లలితమ్మ విద్యా వికాస ఉపకార వేతనాలు పంపిణీ మరియు డి అడిక్షన్ సెంటర్ శంకుస్థాపన కార్యక్రమం తో పాటు లలితమ్మ జిమ్ మరియు పార్క్ ప్రారంభోత్సవం జరుపుతారని తెలిపారు

కాణిపాకంలో అలరించిన సాంస్కృతికం

కాణిపాకం, ఆగస్టు 29 ప్రభాతవార్త: కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి జరిగిన బంగారు నెమలివాహనసేవ సందర్భంగా ఉభయదారుల ఏర్పాటు చేసిన వైవిధ్యభరితమైన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. శుక్రవారం రాత్రి స్వామివారికి బంగారు నెమలివాహనసేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈమేరకు స్థానిక ఆస్థాన మండపంలో భక్తుల కాలక్షేపం నిమిత్తం ఉదయం 10 గంటల నుండి అర్ధరాత్రి 1 గంటల వరకు వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖ కళాకారులచే భక్తిగీతాలు, హరికథలు, కూచిపూడి, భరతనాట్యం, పౌరాణిక నాటక ప్రదర్శనలు, కోలాటాలు, భజనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలను దేవస్థానం, ఉభయదారుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమాలు భక్తులను ఎంతో అలరించాయి.

కాణిపాకంలో నేడు(శనివారం)

పగలు : అభిషేకం

రాత్రి : మూషికవాహన సేవ

ఉభయదారులు : కాణిపాకం, కార్వేటిపల్లె, అగరంపల్లె, కాణిపాకం పట్నం, వడ్రాంపల్లె, కొత్తపల్లె, చిగరంపల్లె, తిరువణంపల్లె, గ్రామాదుల విశ్వకర్మ వంశస్థులు.

స్థానిక ఆస్థాన మండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు: ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు ప్రణ్వదత్త హైదరాబాద్ వారిచే ప్రవచనము, 11 నుండి 12 గంటల వరకు కె.రమాదేవి వారిచే భక్తి రంజని, 12 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు బి.పద్మావతి, 1 నుండి 2 గంటల వరకు పవన్ కళ్యాణ్ వీణ చేను, వారిచే భక్తిగీతాలు, 2 గంటల నుండి 3 గంటల వరకు బి.సుజాత తిరుపతి వారిచే భక్తి రంజని, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎన్.సుమతి భాగవతారిణిచే మహాభారత హరికథ, 5 నుండి 6 గంటల వరకు శివరంజని వియన్‌కుమార్, చిత్తూరు, 6 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు జాతీయ సాంస్కృతిక పరిశోధన మరియు శిక్షణ సంస్థ దక్షిణ ప్రాంత కేంద్రం, 7 నుండి 7.30 గంటల వరకు కె.కీర్తి కళ్యాణి నృత్యాలయం, 7.30 గంటల నుండి 8 గంటల వరకు పల్లవి రాఘవేంద్ర అనురాగ కళా గురుకులం, బెంగుళూరు,ఎం.పూర్ణలక్ష్మి శివశక్తి డ్యాన్స్ అకాడమి, హైదరాబాద్ వారిచే భరత నాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు, 9 గంటల 11 గంటల వరకు అంజూరు హరిప్రసాద్, తిరుపతి, 11 గంటల నుండి అర్ధరాత్రి 1 గంటల వరకు పి.మునిరత్నం వెంకటేశ్వర నాట్యమండలి కట్టమంచి వారిచే పౌరాణిక నాటకం గ్రామోత్సవం ప్రారంభమైనప్పటి నుండి కోలాటాలు, భజనలు.

ఎన్ని భాషలు నేర్చుకున్నా... తెలుగు భాష మరిచిపోకూడదు

పుత్తూరు, ఆగస్టు 29 ప్రభాత వార్త : ఎన్ని భాషలు నేర్చు కున్నా... మాతృభాష అయిన తెలుగు భాషను మరిచి పోరా దని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ బి.చంద్రమౌళి అన్నారు. తెలుగుతో పాటు ఇతర భాషలు నేర్చుకో వచ్చునని, అయితే తెలుగుకు బదులుగా ఇతర భాషలు నేర్చుకోవడం అంటే జన్మనిచ్చిన తల్లికి అన్యాయం చేసినట్లేనని తెలిపారు. శుక్రవారం కాలేజీలోని తెలుగు శాఖ ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవహారిక తెలుగు భాష అభివృద్ధికి విశేష కృషి చేసిన గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మొదటిది అని, తెలుగువారంతా భాషాభిమానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న వారంతా తెలుగు భాషాభివృద్ధి కోసం రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో తెలుగు మాధ్యమాన్ని పునః ప్రవేశపెట్టాలని, అధికార భాషగా తెలుగును కచ్చితంగా అమలు చేయాలని, తెలుగు చలనచిత్రాల పేర్లు తెలుగులోనే వుండాలని తదితర ఆరు తీర్మానాలను ఆమోదించారు. అనంతరం తెలుగు సబ్జెక్ట్‌లో అత్యధిక మార్కులు సాధించిన, వివిధ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ పి.వెంకటేశన్, అధ్యాపకులు డాక్టర్ మన్యం నరసింహులు, ఐక్యుఎసి సమన్వయకర్త డాక్టర్ పి.సుజన, డాక్టర్ ఆర్.బి.వాణిశ్రీ, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ హరిబాబు, టి.నరసింహులు, డాక్టర్ వసంత్‌కుమార్, డాక్టర్ వరలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

మినర్వా లోతెలుగు భాష దినోత్సవం వేడుకలు

గూడూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త: పట్టణంలోని తూర్పు వీధి సంయుక్త నగర్‌లోని మినర్వా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు తెలుగు భాషా దినోత్సవ వేడుకలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేసారు. విద్యార్థులు తెలుగుదనాన్ని ప్రతిబింబించే వివిధ కవుల దీరోధాత్తులు, వీరుల వేషధారణలో సందడి చేశారు. ఈ సందర్భంగా గేయాలాపన, నాటక ప్రదర్శన, నృత్య ప్రదర్శన, కోలాటం వంటి సాంస్కృతిక అంశాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ కాంట్రాక్టర్, పేరెంట్ అయినా బి.సుమన్ కుమార్‌రెడ్డి విచ్చేసి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వినోద్ కుమార్, ప్రిన్సిపల్ రాంప్రసాద్, తెలుగు విభాగం ఉపాధ్యాయులు ఎవి రమణయ్య, ఉష, హాబి బున్నీసా, ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఫ్రీ బస్సులను ఆపడంలేదని... మహిళల ఆవేదన!

శ్రీకాళహస్తి ఆగస్టు 29 ప్రభాతవార్త: ప్రభుత్వం మహిళల సంక్షేమానికి,వారి ప్రయాణానికి సదుపాయాలు కల్పించుటకు నిర్ణయం తీసుకుంటే అమలులో కొన్ని పల్లెవెలుగు బస్సుల వారు మాయ చేస్తున్నారు.బస్సు అపితే ఆపకపోగా గతంలో స్టాపింగ్ ఉన్న చోట ఆపటం లలేదని వాపోతున్నారు. స్టాపింగ్ కాని స్టాపింగ్ వద్ద నిలుపుతూ మహిళలను ఇబ్బంది కల్పిస్తున్నారు. ఈ సమస్యలు శ్రీకాళహస్తి ఆర్టిసి డిపో మేనేజర్‌కు తెలియనిది కాదు. ఇక శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో రూట్ ప్రకారం బయటి డిపో బస్సులు నడవటం లేదు. తేరువీధి మీదుగా స్వర్ణముఖి బస్‌స్టాప్ మీదుగా వెళ్ళాల్సిన బస్సులను జలవినాయక ఆలయం నుంచి మళ్ళిస్తున్నారు. ఈ సమస్య పోలీసులకు తెలియని కాదు, వారూ స్పందించరు. ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు ఫ్రీ బస్సుల స్కీం ప్రారంభమై రెండు వారాలు కూడా కాలేదు.స్త్రీ శక్తి పేరుతో అమలు చేస్తున్న ఈ కార్యక్రమంకు అన్యాహంగా విమర్శలు మొదలవుతున్నాయి. పట్టణంలో బస్టాండ్ దగ్గర నుంచి మొదలైతే వరుసగా 6 స్టాప్‌లను ఆపాల్సి ఉంది.అయితే ఇందుకు విరుద్ధంగా కాళహస్తి డిపోలోని బస్సులు పనిచేస్తున్నాయి.ప్రధానంగా శ్రీకాళహస్తి ఆలయం ముందు మొయిన్ స్టాప్ ఉంది.అక్కడ ప్రయాణికులు ఎక్కించుకున్నట్లయితే గుడి ముందు నుంచి సన్నిధివీధి మార్గం గుండా బస్సులు వెళ్లిపోతున్నాయి.మిగతా స్టాప్స్‌లో ఉన్న ప్రయాణికులు పడిగాపులు కాయాల్సిందే.ప్రధానంగా సూపర్‌బజార్ కూడలి,పాత వెంకటగిరి బస్టాండ్,శ్రీరాంనగర్ కాలనీ ముందు ఉన్న అమర్‌జ్యోతి ప్లాజా దగ్గర ప్రయాణికులు కాపుకాయాల్సిందే బస్సులు ఎక్కాలంటే. దీంతో ఆర్టీసికి కొంత మేర నష్టం వాటిల్లితుంది. పల్లెవెలుగు,అల్ట్రా పల్లెవెలుగు బస్సులు మహిళలు చెయ్యిఎత్తి ఆపుతున్న ఆగకుండా వెళ్ళిపోతున్నాయి. ఓ ప్రయాణికురాలు బస్సు డ్రైవర్‌తో వాగ్వివాదం చోటు చేసుకున్న ఆ మహిళలను బస్సులో ఎక్కనీయకుండా వెళ్ళిపోయారు. దీని పై ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఎంతైన ఉందని మహిళలు వాపోతున్నారు.

నూతన ఒరవడికి...శ్రీకారం చుట్టిన పోలీసులు!



రేణిగుంట ఆగస్టు 29 ప్రభాతవార్త: రేణిగుంట పోలీసులు వినాయక మండప కమిటీ సభ్యులను, రాజకీయ నాయకులను మండపాల వద్ద శుక్రవారం శాలువలు కప్పి సత్కరించి నూతన విధానానికి శ్రీకారం చుట్టారు. రేణిగుంట పట్టణంలోని పలు వినాయక మండపాలలో ప్రతిష్టించిన వినాయక విగ్రహాలను సందర్శించడానికి రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు, అర్బన్ సీఐ జయచంద్ర, అర్బన్ ఎస్సై నాగరాజు, ట్రైనీ ఎస్ఐ స్వాతి, పోలీసులతో కలిసి వెళ్లారు. మండప నిర్వాహకులు వారిని ఆహ్వానించి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం వారికి స్వామివారి హారతి తీర్థప్రసాదాలను అందజేశారు. మండపాల కమిటీ సభ్యులు పోలీసు అధికారులు సత్కరించడానికి ఉపక్రమించారు. అయితే పోలీస్ అధికారులు అభ్యంతరం తెలుపుతూ వినాయక ఉత్సవాలలో శాంతి భద్రతలకు ఇబ్బందులు కలిగించకుండా శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నందుకు కమిటీ సభ్యులను పోలీసులే సత్కరించారు. కమిటీ సభ్యులతో పాటు ఉత్సవాలకు సహకరిస్తున్న రేణిగుంట పట్టణ టిడిపి అధ్యక్షుడు మహబూబ్ బాషా, టిడిపి సీనియర్ నాయకులు కన్నన్‌రెడ్డి తదితరులను డీఎస్పీ శ్రీనివాసరావు శాలువాతో సత్కరించడం విశేషం.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

పుత్తూరు రూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త: దేశంలోనే ప్రప్రథంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్యాకెట్ ఫ్రెండ్లీ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగు తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య పేర్కొన్నారు. పుత్తూరు రూరల్ మండలం రామకృష్ణాపురం గ్రామ పంచాయతీలో రేషన్ కార్డు దారులకు స్మార్ట్ కార్డులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య పంపిణీ చేశారు. గతంలో వైసీపీ ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఫోటోతో లబ్ధిదారుల ఫోటోలు లేకుండా ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు ఇస్తున్న స్మార్ట్ కార్డులు ఏటీఎం కార్డు సైజులో గుర్తింపు కార్డుగా వాడుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో పుత్తూరు మండల టీడీపీ అధ్యక్షుడు బాలాజీ, ప్రధాన కార్యదర్శి హేమంత్, తడుకు సర్పంచ్ బొబ్బిలి యాదవ్, తడుకు సింగిల్‌విండో ప్రెసిడెంట్ కరుణ యాదవ్, డైరెక్టర్ విజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కోట గజపతి, టీడీపీ నాయకులు హరి, జగ్గయ్య, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలగుంటలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

తిరుపతిరూరల్,ఆగస్టు29 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలో శ్రీ వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరుగు తున్నాయి. తుమ్మలగుంట టిడిపి అధ్యక్షుడు పార్లపల్లి భరత్‌కుమార్‌రెడ్డి (భాను) ఆధ్వర్యంలో తుమ్మలగుంట శ్రీప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం పక్కన విగ్రహాన్ని ఏర్పాటు చేసారు. చవితి ఉత్సవాన్ని పురస్కరించుకుని భరత్ కుమార్‌రెడ్డి నేతృత్వంలో శుక్రవారం మధ్యాహ్నం వెయ్యి మందికి పైగా అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో భరత్‌కుమార్‌రెడ్డి, టిడిపి సీనియర్ నేత బిరుదాల హనుమంతురెడ్డి, కమిటీ ప్రతినిధులు బిరుదాల సిద్దారెడ్డి, రాధారాయల్, రోహిత్, గురువారెడ్డి, సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు రోజా నాయుడు, శ్రీకాంత్, కార్తీక్, నితీష్‌నాయుడు, లోకేష్, మోహన్, చరణ్, హరి, గణేష్, శివ, సోము తదితరులు పాల్గొన్నారు.

వేదిక్ వర్సిటిలో క్రీడా దినోత్సవ వేడుకలు

తిరుపతి విద్య,ఆగస్టు 29 ప్రభాతవార్త: మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని జరుగు తున్న జాతీయ క్రీడా దినోత్సవాలు శ్రీ వేంకటేశ్వర వేద వర్సిటీలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ కులపతులు ఆచార్య రాణి సదాశివమూర్తి, అధ్యక్షులుగా ముఖ్య అతిథులుగా క్రీడా భారతి జిల్లా అధ్యక్షులు వేంకటేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక శారీరక ఆరోగ్యానికి క్రీడలు చాలా అత్యవసరమైన వేద విశ్వవిద్యాలయానికి క్రీడా శిక్షణ నిమిత్తం సెలవు దినాలలో మేము మా తరఫున శిక్షకుల్ని పంపుతామని వారు తెలియజేశారు.అనంతరం విద్యార్థులకు వాలీబాల్,కబడ్డీ,చెస్, క్యారమ్స్ మొదలైన క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శైక్షిక సంకాయ ప్రముఖులు బ్రహ్మశ్రీ గోళి, సుబ్రహ్మణ్యం శర్మ,వసతి గృహ సంక్షేమ అధికారి ఉమేష్,షడంగీ అధ్యాపకులు పాల్గొన్నారు.

గణనాథుడిని దర్శించుకున్న తమిళనాడు అడిషనల్ డిజిపి

కాణిపాకం, ఆగస్టు 29 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారిని తమిళనాడు అదనపు డిజిపి బాల నాగదేవి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆమెకు ఆలయ ఎఇఓ రవీంద్రబాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆమె స్వామి వారి సేవలో పాల్గొన్నారు. అలాగే శ్రీ వీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలో కూడా ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు వేద మండపంలో వేద ఆశీర్వచనం చేసి స్వామి వారి శేష వస్త్రాలు, చిత్రపటంను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిటెండెంట్ కోదండపాణి, చిత్తూరు రూరల్ వెస్ట్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్‌నాయుడు, కాణిపాకం ఎస్ఐ నరసింహులు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలజీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనవ్యర్థాల నిర్వహణపై ప్రణాళికలు

తిరుమల,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలలో భారీగా ప్రోగవుతున్న చెత్తను తడి,పొడిగా విభజించే అవసరం లేకుండా వ్యర్థాల నిర్వహణను సమర్ధవంతంగా అమలుచేసే పద్ధతులపై టిటిడి వినూత్న ఆలోచన చేస్తోంది. ఇందుకోసం శాస్త్రవేత్త పద్మశ్రీ శరద్‌ఖలేతో కలసి శుక్రవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి ఈఓ జె.శ్యామలరావు, అదనపు ఈఓ చిరు మామిళ్ళ వెంకయ్య చౌదరి,సిఇ సత్యనారాయణ, ఇఇ సుధాకర్, డిప్యూటీ ఇఇ సోమన్నారాయణ,సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవితో సమావేశమయ్యారు. బయోడిగ్రేడబుల్ వ్యర్థాలను ఉపయోగించి బయోగ్యాస్ ఉత్పత్తి చేయడం పర్యావరణ అనుకూల పరిష్కారం అని శాస్త్రవేత్త ఖలే పేర్కొన్నారు.

ప్రతి ప్రాజెక్టుకు...ఈవెంట్స్‌తో క్యాలండర్ సిద్ధం చేయాలి

-టిటిడి ఈఓ శ్యామలరావు

తిరుమల,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి: హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో కొత్త కార్యక్రమాలను ప్రారంభించాలని, ప్రతి ప్రాజెక్టుకు ఈవెంట్స్ తో రూపొందించిన క్యాలండర్ సిద్ధంచేయాలని టిటిడి ఈఓ జె.శ్యామలరావు ఆదేశించారు. అన్నమయ్య కీర్తనలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించాలని, ఇందుకు ముందుగా అడిషన్లు చేపట్టాలని సూచించారు. శుక్రవారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో జెఈఓ వీరబ్రహ్మం, అన్నమాచార్యప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ మేడసాని మోహన్, ఆకెళ్లవిభీషణశర్మ, డిప్యూటీ ఈఓ గోవిందరాజు తదితరులుతో కలసి ఈఓ సమీక్షించారు.

ఇంటింటికి సిఎం సహాయ నిధి చెక్కులు

శ్రీకాళహస్తి,ఆగస్టు 29 ప్రభాతవార్త: పట్టణంలోని పలువురికి శుక్రవారం బొజ్జల బృందమ్మ సిఎం సహాయనిధి చెక్కులను అందించారు. శుక్రవారం రూ.11,67,864ల చెక్కులను చెంగమ్మ, హరిసురేష్ బాబు, వి.బాల వెంకట సుబ్రమణ్యం, అల్లం మానసలకు చెక్కులను అందించారు.ఈ సందర్భంగా బృందమ్మ మాట్లాడుతూ నేడు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుపేదల పక్షపాతిగా వ్యవహరిస్తున్నారన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సిఎం సహాయ నిధి చెక్కులను విన్నూత్న పద్ధతిలో అందిస్తున్నామన్నారు. నిరుపేదల ఇళ్ళకు వెళ్ళి వారిని పరామర్శించి వారిని ఓదార్చి అందిస్తున్నామన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ముఖ్యమంత్రి లెక్క చేయక వైద్య ఖర్చులకు సంబంధించి సహాయం అందిస్తున్నారని వివరించారు. అంతేకాక శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 147 మందికి రూ.1.78కోట్లు అందించినట్లు వివరించారు.ఈ కార్యక్రమాల్లో పట్టణ అధ్యక్షులు జి.విజయకుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, కంఠా రమేష్, గాదిపాకల గోపినాథ్, షాకిర్ అలి, వాకచర్ల గుర్రప్పశెట్టి, మునికృష్ణయ్య, ఖాదరబాషా, కరీం,అస్మత్, వెంకటేశ్వర చౌదరి, రేణుకమ్మ, మల్లిశ్వరమ్మ, షఫీ, అమరావతి, హేమంత్,గుత్తా విజయకుమార్, రాకేష్, బలాజి బాబు, సతీష్, లోకేష్‌లు పాల్గొన్నారు.

పురపాలక సంఘ కార్యాలయము, గూడూరు

ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్టు టెండరు ప్రకటన

టెండరు నోటీసు ఆర్‌ఓసి.నెం.325/2025/ఇ1 తేది : 30.08.2025

IFB.No.07/E1/2025 to 16/E1/2025

గుడూరు పురపాలక సంఘం (తిరుపతి జిల్లా) పరిధిలో 15వ ఆర్థిక సంఘం టైడ్, అన్-టైడ్ నిధులతో సుమారు రు.149.46 లక్షల అంచనా విలువగల మొత్తం 10 పనులకు గాను షార్టు టెండర్లును ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అయిన www.apeprocurment.gov.in లో పిలవడమైనది. టెండర్ షెడ్యూలు ప్రారంభ తేది 30.08.2025 ఉదయం 10.30గంటల నుండి మరియు బిడ్ దాఖలు చేయడానికి చివరి తేది 08.09.2025 సాయంత్రం 3.00 గంటల వరకు. ఇతర పూర్తి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అయిన www.apeprocurment.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం.9885439447, 9100890511 ను సంప్రదించగలరు.

-కమీషనర్, గూడూరు పురపాలక సంఘం